# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 08
సంపుటి: 3 సంచిక: 2 | ఆగస్టు 20, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## రాఖీ కట్టిన చిన్నారులు

### రక్షా బంధన్ ను పురస్కరించుకుని

### ప్రధానమంత్రి మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు

న్యూఢిల్లీ ఆగష్టు 19 : దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.. రక్షా బంధన్ ను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరంద్రమోడీకి చిన్నారులు రాఖీ కట్టారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పలు పాఠశాలల విద్యార్థులతో కలిసి రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా మాట్లాడారు.. వారితో కలిసి సరదాగా పండుగను జరుపుకున్నారు. ప్రధాని మోడీకి చిన్నారులు రంగు రంగుల రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధాని మోడీ.. రాఖీ వేడుకలకు సంబంధించిన చిత్రాలను, వీడియోలను ఎక్స్ లో షేర్ చేశారు.. తన యువ స్నేహితులతో కలిసి రక్షా బంధన్‌ని జరుపుకున్నందుకు సంతోషంగా ఉందంటూ.. ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.



కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన అభిషేక్ మను సింఘ్వీ .కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ.



హైదరాబాదులోని రాజ్ భవన్ లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు బ్రహ్మకుమారీలు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన మంత్రి సీతక్క, ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బండ్రు శోభారాణి, నెరెళ్ల శారద, కాల్వ సుజాత, తదితరులు.

## ఆర్టికల్ 370 పునరుద్ధరణ

### జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టో

జమ్ము కశ్మీర్ ఆగష్టు 19 : జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు కీలక హామీలతో నేషనల్ కాన్ఫరెన్స్ తన ఎన్నికల మేనిఫెస్టోను సోమవారం విడుదల చేసింది. మేనిఫెస్టోలో 12 గ్యారంటీలకు చోటు కల్పించింది. ఆర్టికల్ 370 పునరుద్ధరణ, 35-ఏ, రాష్ట్ర హెూదా వంటి భారీ హామీలను గుప్పించింది. నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు.కశ్మీరీ పండిట్లను తిరిగి రప్పించి వారికి పునరావాసం కల్పిస్తామని పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతంలో రాజకీయ, చట్టబద్ధ స్థితిని పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో తొలి గ్యారంటీగా పేర్కొంది.

## ఒక్క ఫొటొ కొన్ని పేజీల వార్త తో సమానం

- అంతర్జాతీయ ఫొటొగ్రఫీ దినోత్సవంలో సమాచార, పౌర సంభంధాల శాఖ మంత్రి పొంగులేటి
- ఉత్తమ ఫొటోలు తీసిన ఫొటోగ్రాఫర్లకు నగదు పురస్కారాల అందజేత

అంకిత భావంతో సృజనాత్మకం గా తీసిన ఒక ఫోటో కొన్ని పేజీల వార్తా సారాంశమును అర్ధవంతంగా తెలియజేసి, పాఠకులను ఆలోచింప చేస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేడు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ఫోటోగ్రఫీ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రతి రోజు దినపత్రికలు చదవటం అలవాటని, అన్ని వార్తలు చదవక పోయినా , అన్ని పేజీలలోని ఫోటోలను చూసి, ఆ వార్తలోని అంశాన్ని అర్థం చేసుకుంటానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయహస్తం హామీలపై నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలకు వచ్చిన ఫోటో ఎంట్రీలను ఇక్కడ ప్రదర్శించారు. 5 కేటగిరీలలో జ్యూరీ సభ్యులు ఎంపిక చేసిన ఫోటోలను తీసిన ఫోటోగ్రాఫర్లుకు మేమెంటో, శాలువా, నగదు పురస్కారాలను ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేసి , అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఫోటోకు జీవం పోసేందుకు ఫోటోగ్రాఫర్లు అంకితభావంతో కష్టపడతారని ప్రశంసించారు. తెలంగాణ పాలనలో మార్పు కు తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యం లో అభయహస్తం అమలుకు గత 8 నెలలుగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు కు ప్రభుత్వం చేస్తున్న కృషికి నేటి ఫోటోగ్రఫీ ప్రదర్శన నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. ఫోటోగ్రాఫర్ల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని చెప్పారు.సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఫోటో తో కూడిన వార్త కు పరిపూర్ణత



చేకూరుతుందని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ వేడుకల్లో ఆయన గౌరవ అతిథిగా హాజరైనారు. క్షేత్ర స్థాయిలో అనేక ఆటుపోట్లు, ఇబ్బందులను భరించి ఫొటోగ్రాఫర్లు పనిచేస్తారని చెప్పారు. కొన్ని సందర్భాల్లో జర్నలిస్టుల కంటే ఎక్కువ కష్ట పడి విధులు నిర్వహిస్తారని తెలిపారు. మనిషిని ఆలోచింప జేసే శక్తి ఫోటోలకు వుంటుందని చెప్పారు. ఫోటోగ్రాఫర్ల ను రాష్ట్ర ప్రభుత్వ%శీ% గౌరవిస్తుందని పేర్కొన్నారు. 5 కేటగిరీలలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే పోటీలలో 101 మంది 990 ఫోటోలను పంపినట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ యం. హనుమంతరావు తెలిపారు. ఫోటోగ్రఫీ, జర్నలిజం లలో నిష్ణాతులైన న్యాయ నిర్ణేతలు ప్రతి కేటగిరీలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు మరియు 5 కన్సొలేషన్ బహుమతులకు ఫోటోలను ఎంపిక జేసినట్లు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యుల తో హాజరయ్యారు. అలాగేఎఫ్ డీ సి ఈ డి కిషోర్ బాబు, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్లు డి ఎస్ జగన్, డి శ్రీనివాస్, కే వెంకట రమణ, సి ఐ ఈ రాధా కిషన్ , మీడియా అకాడమీ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, శాఖ ఫోటోగ్రాఫర్లుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడలకు కేంద్ర బిందువుగా తెలంగాణ....

- రాబోయే ఒలింపిక్స్ క్రీడల్లో పతకాలే లక్ష్యం...
- ప్రతి క్రీడకు ప్రాధాన్యం దక్కాలి..
- యంగ్ ఇండియా బ్రాండ్‌గా తెలంగాణ
- స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకే అన్ని క్రీడా విభాగాలు, శిక్షణ సంస్థలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



హైదరాబాద్: దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చిదిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలన్నారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో...

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన **దేశ క్రీడాకారులు** ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు... ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో క్రీడా పాఠశాల... చిన్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు, వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో ఉపాధ్యాయలు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు.

### అంతా కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో

## మార్పు తీసుకురావాలి

- బాగా పనిచేసే వాతావరణం కల్పించడం కోసమే పదోన్నతులు
- ఎస్పీడీసీఎల్ లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



మనం అందరం కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్పీడీసీఎల్ లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగులు డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లును పెద్ద ఎత్తున అభినందించగా ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు అంటే వారి జీవనస్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం, రాష్ట్ర సంపదలో అంతా భాగస్వాములు కావడం ఆ మార్పు వచ్చినప్పుడే పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రానికి ఫలితం ఉంటుంది అన్నారు. లేకపోతే కోరి తెచ్చుకున్న కొత్త రాష్ట్రంలో న్యాయం చేయలేని వారిగా నిలబడిపోతాం అన్నారు. గత ఏడు, ఏడున్నర సంవత్సరాలుగా పదోన్నతులు లేకుండా ఎదురుచూస్తున్న విద్యుత్ ఉద్యోగులందరినీ ప్రజా ప్రభుత్వం గుర్తించి పదోన్నతుని ఇవ్వాలని నేను, సీఎం, మంత్రిమండలి సభ్యులు నిర్ణయించామని తెలిపారు.

మీరంతా కూడా ఈ రాష్ట్రం నాది, ఈ ప్రభుత్వం నాది, ఈ రాష్ట్ర ప్రజలు నా వాళ్ళు, వాళ్ల సేవ కోసమే నేను నియమించబడ్డానని మీరంతా భావించాలని ఉద్యోగులు, అధికారులకు సూచించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఉద్యోగులు అధికారులు బాగా పనిచేసే వాతావరణ కల్పించడం కోసం పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఆలోచనలను అమలు చేసే క్రమంలో కింది స్థాయి వరకు ఉద్యోగులు, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. మీ కష్టసుఖాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది, మీరు ప్రజల కష్టసుఖాల్లో భాగం కావాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు పెట్టే ప్రతి సంతకం, తీసుకునే ప్రతి నిర్ణయం, చేసే ప్రతి పని సామాన్యునికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. మీ పనిలో మానవీయకోణం ఉండాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం ఇదే తరహా ప్రోత్సాహాన్ని కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్న అందరిని సంప్రదించి తీసుకుంటుంది.. టీం స్పిరిట్ తో ముందుకు పోవాలని అన్నారు. పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. మీ పిల్లలు బాగా చదువుకోవాలని సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

### అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు

## సాలకట్ల బ్రహ్మోత్సవాలు

తిరుమల ఆగష్టు 19: కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. తొమ్మిది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఏడాది పొడువునా 450 ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఇందులో బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్ఠత ఉన్నది. అక్టోబర్ 3న ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో స్వామివారు ఉదయం, రాత్రి వేళల్లో ఒక్కో వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 4న సాయంత్రం 5.45 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం జరుగుతంది. బ్రహ్మోత్సవాలకు ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు.ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకుతారు. ఈ సందర్భంగా రుత్వికులు వేదమంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూచుడతారు. ఇక రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు పెద్దశేష వాహన సేవపై తిరుమాడ వీధుల్లో విహరిస్తారు. రెండోరోజైన 5న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం, రాత్రి 7 గంటల నుంచి 9 వరకు హంస జరుగుతుంది.



6న ఉదయం సింహ వాహనసేవ, రాత్రి ముత్యపు పందిరి, నాలుగో రోజున ఉదయం కల్పవృక్షం వాహనం, రాత్రి సర్వభూపాల వాహన సేవపై శ్రీవారి భక్తులను అనుగ్రహిస్తారు. ఐదోరోజున ఉదయం మెహినీ అవతారం, సాయంత్రం 6.30 గంటల నుంచి 11.30 గంటల వరకు శ్రీవారి గరుడ వాహనంపై భక్తకోటిని కటాక్షిస్తారు. ఉత్సవాల్లో ఆరో రోజున ఉదయం హనుమంత వాహనసేవ, సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు స్వర్ణ రథం, రాత్రి 7 నుంచి 9 వరకు గజ వాహన సేవ జరుగుతుంది. ఏడో రోజున ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహన సేవలను నిర్వహిస్తారు.

## టిజిఎస్ ఆర్‌టిసి బస్సులో గర్భిణికి డెలివరీ

### పురుడు పోసిన మహిళా కండక్టర్ భారతి

### కండక్టర్ భారతిని అభినందించిన తెలంగాణ ఆర్‌టిసి ఎండి సజ్జనార్

హైదరాబాద్ ఆగష్టు 19: రక్షాబంధన్ సందర్భంగా బస్సులో గర్భిణీకి పురుడు పోసిన మహిళా కండక్టర్ భారతిని తెలంగాణ ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అభినందించారు. 'రాఖీ పండుగ నాడు టిజిఎస్ ఆర్‌టిసి బస్సులో గర్భిణికి డెలివరీ చేసి ఒక మహిళా కండక్టర్ మానవత్వం చాటుకున్నారు. తాను విధులు నిర్వర్తిస్తోన్న బస్సులో గర్భిణికి పురిటి నొప్పులు రాగా, ఆమె వెంటనే స్పందించి బస్సులో ప్రయాణిస్తోన్న నర్సుతో కలిసి ప్రసవం చేశారు. అనంతరం తల్లీబిడ్డను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అని ఎండి సజ్జనార్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గద్వాల డిపోకు చెందిన గద్వాల-వనపర్తి రూట్ పల్లె వెలుగు బస్సులో సోమవారం ఉదయం సంధ్య అనే గర్భిణి రక్షాబంధనన్ సందర్భంగా తన సోదరులకు రాఖీ కట్టేందుకు వనపర్తికి వెళ్తున్నారు. బస్సు నాచహల్లి సమీపంలోకి రాగానే గర్భిణికి ఒక్కసారిగా పురిటినొప్పులు వచ్చాయి.వెంటనే అప్రమత్తమైన మహిళా కండక్టర్ జి.భారతి బస్సును ఆపించారు.

అదే బస్సులో ప్రయాణిస్తోన్న ఒక నర్సు సాయంతో గర్భిణికి పురుడు పోశారు. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం 108 సాయంతో తల్లీబిడ్డను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారు. రక్షాబంధన్ నాడు బస్సులో గర్భిణికి పురుడు పోసిన కండక్టర్ భారతికి ఆర్‌టిసి యాజమాన్యం తరపున అభినందనలు. తాను సమయస్ఫూర్తితో వ్యవహరించి నర్సు సాయంతో సకాలంలో పురుడుపోయడం వల్లే తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

# సోదరుడికి రాఖీ కట్టి హెల్మెట్ బహుమతిగా ఇచ్చిన సోదరీమణులు



దుబ్బాక: ఆగస్టు19, (తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో రక్షాబంధన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. అన్న చెల్లెల అనురాగానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండుగను అన్న చెల్లెలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి కి సూదురా ప్రాంతాలలో ఉన్నప్పటికి ఐదుగురు అక్కలు తప్పకుండా తమ్ముడికి రాఖీలు కట్టేందుకు వస్తారు అని రామక్కపేట గ్రామానికి చెందిన రిపోర్టర్ పరశురాములు గౌడ్ తెలిపారు. పరశురాములు గౌడ్ కు ఇంట్లో తన సోదరీమణులు రాఖీ కట్టి మిఠాయి తినిపించి ఆశీర్వదించారు. అంతేకాకుండా తమ సోదరుడు ఆయురారోగ్యాలతో ఉండాలని హెల్మెట్ ను బహుమతిగా అందజేశారు. తమ తోబుట్టు బైక్ పై ప్రయాణం చేసినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని సోదరీమణులు ఆశీర్వదించారు. ఎన్ని పనులు ఉన్నా తప్పకుండా తమ్ముడికి రాఖీలు కట్టేందుకు మా అక్కలు వస్తారని ఇప్పటికే చాలా గిఫ్టులు ఇచ్చారని పరశు రాముల గౌడ్ రాఖీ పండుగ తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నాడు.

# సింగారం గ్రామంలో ప్రజల అవసర నిమిత్తం అదనపు నీటి ట్యాంకును నిర్మించాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో జనాభాకు అనుగుణంగా అదనముగా వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని. రుణమాఫీ రాష్ట్రంలో 64 లక్షల మందికి రైతులకు వర్తింపజేయాలని. సిపిఎం గ్రామ కమిటీ సమావేశంలో సోమవారం డిమాండ్ చేసింది. అచ్చంపేట మండలం లోని సింగారం గ్రామంలో ప్రస్తుతం ఉన్నా వాటర్ ట్యాంక్ జనాభా కు అనుగుణంగా లేదని అదనముగా మరో వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని సీ పీ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మండలం లోని సింగారం గ్రామం లో సీ పీ ఎం కమిటీ సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి కొండేమోని బక్క య్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్ దేశయ నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ 64 లక్షల మందికి వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ కూడా రెండు లక్షల రుణమాఫీని మాఫీ చేస్తామని డిసెంబర్ 9వ తారీఖు నాడు ప్రకటించినడు కానీ ప్రస్తుత రుణమాఫీ చూస్తే మొదటిదఫా రెండవ దఫా మూడో దఫలో 40 శాతం మంది కూడా రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ కి 31 వేల కోట్లు అవసరము అవుతాయంటూ కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్లో తీర్మానించినారు కానీ 17,934 కోట్లే విడుదల చేశారని అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతులకు ఆధార్ కార్డు రేషన్ కార్డు నిమిత్తం లేకుండా అందరికీ వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ రైతులందరికీ రుణమాఫీ కాకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులతో కలసి సింగారం వాటార్ ట్యాంక్ను పరిశీలించా రు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి మల్లేష్, మాజీ సర్పంచ్ కొండేమోని బాలింగయ్య, సీనియర్ నాయకులు చిన్న అంజన్నయ్య,నాయకులు కొన్నాగుల కృష్ణయ్య,దస్తగిరి, కొండేమోని అంతయ్య, సాటు సుందరయ్య, సల్వాది వెంకటేష్,గ్రామస్తులు పానుగంటి రాములు, బొల్లు శ్యాం సుందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19): ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం అచ్చంపేట తాలూకా ఫోటో & వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త శ్రీ లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ అధ్యక్షుడు కుంభం నారాయణ గౌడ్, కోశాదికారి మధు, ప్రచార కార్యదర్శి పిల్లి బాలరాజు, కుటుంబ భరోసా ఇంచార్జి ధోని, గిరి, ఎఫ్ 3 కృష్ణ, బాలు, అఖిల్, వెంకటయ్య, తిరుపతి, రాజు, సలేశ్వరం, మోహన్, శేఖర్, శివ, ప్రసాద్, నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 19, మూడు దశాబ్దాల రాజీలేని సుదీర్ఘ ఉద్యమంతో నాజ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ. వారు మాట్లాడుతూ హైదరాబాద్ లోని మంద కృష్ణ మాదిగ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి పలు అంశాలపై చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ, ఎంఈఎఫ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరపల్లి నాగభూషనం,గజ్వేల్ మండల ఎంఇఎఫ్ అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొమ్మని దయాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహణ.

**-మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఫోటోగ్రఫీ దినోత్సవం.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటి కెమెరా సృష్టికర్త యూఎస్ జాక్విన్ మాండ్ డాగురె జన్మదిన సందర్భంగా ఫోటోగ్రఫీ దినోత్సవం తెలంగాణ నిర్వహించారు. స్థానిక ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ సృష్టికర్త లూఎస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచం ఏర్పడిన తర్వాత ఫోటోగ్రాఫర్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, సెల్ఫోన్ రావడంతో చాలామంది ఫోటోగ్రాఫర్లు విధులు లేక రోడ్డున పడ్డారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు బ్యాంకుల నుండి రుణాలు అందజేసి జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రొయ్యల హరి ప్రసాద్, ఉపాధ్యక్షుడు మజీద్,కార్యదర్శి యాదగిరి,సర్దార్ నాయక్,స్వామి, మల్లేశం,వినోద్,శివ,రాజ్ కుమార్, శ్రీకాంత్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19: గవర్నమెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలోని వసతిగృహాలను మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను సందర్శించి వసతి గృహాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. పిచ్చి మొక్కలు లేకుండా చూడాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందే విధంగా చూడాలని తెలిపారు. ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను శాఖల వారీగా అధికారులకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయిస్తామని పేర్కొన్నారు. ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ ను సన్మానించిన కోరుట్ల పోసానిపేట పద్మశాలి సంఘం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,19 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన కే.వేంకయ్యను సోమవారం కోరుట్ల పట్టణంలోని పోసానిపేట గ్రామానికీ చెందిన పద్మశాలీ సంఘం అధ్యక్షులు చిలుక శంకర్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చిలుక శంకర్ మాట్లాడుతూ, బీడీలు చేసుకుంటూ వేంకయ్య చదువుకున్నాడని, ఆయన భార్య లక్ష్మి ఇచ్చిన ప్రోత్సాహంతోనే సంఘంలో ఒక మంచి స్థానం సంపాదించారని కొనియాడారు. విద్యార్థి లోకానికి ఆ దంపతులు ఆదర్శమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు క్యాతం ప్రసాద్, క్యాతం మల్లేశం, శ్రీరాముల రాజేందర్, అల్లె కృష్ణహరి, బత్తుల రాజగంగారాం, చిలుక ఆనందం, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకమే రక్షాబంధన్.

**-ఆడపడుచుల రాకతో కలకలలాడుతున్న తల్లిగారిల్లులు**




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19: కామారెడ్డి జిల్లా లో గ్రామ గ్రామాన రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామంలో అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేక రక్షాబంధన్ రాఖీ పౌర్ణమిగా పిల్చుకునే ఈ పండుగ రోజు అన్నదమ్ముల చేతికి అక్క చెల్లెలు రాఖీలను కట్టడం ద్వారా తమ ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటారు దూది పొగతో ముడిపడిన దారం తడే కాదు బంగారపు బ్రాస్ లైట్ సైతం ప్రస్తుతం రక్షాబంధనగా నిలుస్తున్నాయి పండుగలకు ప్రత్యేకం శ్రావణమాసం ఈ మాసంలో కురిసే చిరుజల్లులు పచ్చని పంట పొలాలతో ప్రకృతి కళకళలాడుతూ ఉంటుంది దీనికి తోడు శ్రావణమాసం విశిష్టమైన మాసం కావడంతో ఈ మాసంలో వచ్చే పండుగలతో ప్రతి ఇంట పండుగ సంబరాలు మిన్నంటుతాయి శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమి కి ఘనమైన చరిత్ర ఉంది శ్రావణ పౌర్ణమి నాడు అక్క చెల్లెలు అన్నదమ్ములకు సంప్రదాయంగా రక్షలను రాఖీలను కట్టి సీట్ తినిపించడం సోదరుల కానుకలు ఇవ్వడం అనేది ఆనాటి నుండి వస్తున్న ఆచారం సంప్రదాయ పద్ధతులను అనుసరించి రాఖీ ధారణ చేసేవారు సోదరీమణులు నుదుటి తిలకం దిద్ది మంగళ హారతి తీస్తారు అనంతరం రక్షణ కట్టడంతో సోదరులు కట్నాన్ని సమర్పిస్తారు.

రక్షలను కడుతున్న సమయంలో నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి రక్షా అని నినాదాలను ఇస్తూ ఒకరికి ఒకరు రాఖీలు కడతారు ఏది ఏమైనాప్పటికీ మనలోనే వైశ్య మూల్యాన్ని దూరం చేస్తూ మనవి బంధాలను పది కాలాలపాటు పదిలంగా ఉండేందుకు ఈ రక్షాబంధనం తోడ్పాటు నందిస్తుందని చెప్పవచ్చు.

# రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు

**-మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 19, రైతు రుణమాఫీ 2024 సంబంధించి మూడు విడతల్లో రైతులకు చెందిన రుణమాఫీ ఖాతాలో నిధులు జమ చేయబడినవి అని మర్కుక్,మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి అన్నారు.కొన్ని సాంకేతిక కారణాలు అనగా బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి,కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు,ఆధార్ నెంబర్లలో తప్పులున్నవి,పాస్ బుక్ నెంబర్లు లేనివి,బ్యాంకు ఖాతాల్లో ఉన్న పేర్లతో ఆధార్లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు వంటి కారణాలవల్ల,మరి కొంతమంది రైతులకు చెందిన రుణ ఖాతాల్లో నిధులు కాలేదని,ఈ రైతులకు చెందిన విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో,మర్కుక్ రైతువేదిక లో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతుల నుండి విజ్ఞప్తులను మరియు ఫిర్యాదులను తీసుకోవడం జరుగుతుందని,రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని,రెండు లక్షల పైబడి రుణం కలిగిన రైతులకు రెండు లక్షల పోగా మిగతా రుణం తిరిగి చెల్లించడానికి చాలామంది రైతులు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ రైతులకు సంబంధించి ప్రభుత్వం నుండి రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ఆదేశాలు వెలువడతాయని,అప్పటివరకు రైతులు వేచి చూడాలని రుణమాఫీకి సంబంధించి ఎలాంటి విజ్ఞప్తులు సమస్యలు సందేహాలు ఉన్న మండల వ్యవసాయ అధికారులు సంప్రదించాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.12-12-2018 నుండి 09-12-2023గడువు లోపు రుణం పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని జీవో నెంబర్ 567 ప్రకారం రైతులకు రుణమాఫీ అందుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విజ్ఞప్తుల విభాగాన్ని సందర్శించి తమ ఫిర్యాదులను అందించాలని రైతులను కోరడమైనదని అన్నారు.

# పాత వాహనాల వేలం.

**-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: అన్నోన్ ప్రాపర్టీ కింద మెదక్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో (103) మోటార్ సైకిళ్ళు, (93) 3 వీలర్స్,4 వెలర్స్ కలిపి (10) , (మొత్తం 103) గత ఆరు నెలల నుండి పై వాహనాల గురించి ఎవరు రానందున అన్నోన్ ప్రాపర్టీగా పరిగణించి (స్క్రాప్) గా వేలం వేయడం జరుగుతుంది. తేదీ: 21-08-2024 (బుధవారం) రోజున ఉదయం 09:00 గంటలకు వేలం వెయబడును వేలం వేయబడు స్థలంబీ మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అవుసులపల్లి జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా మెదక్ జిల్లా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలల్లో అన్నోన్ (Unclaimed/ Abandoned Vehicles) వివిధ రకములైన (103) మోటార్ సైకిళ్ళు, (93) 3 వీలర్స్ మరియు 4 వెలర్స్ కలిపి (10) , (మొత్తం 103) పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే వాహన డాక్యుమెంట్లు చూపించుకుని వాహానాలను తీసుకొని వెళ్లాలని తెలియజేయడం జరిగింది, గత 6 నెలల నుండి ఎవరూ రానందున అన్నోన్ ప్రాపర్టీ గా పరిగణించి మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉంచడం జరిగింది. (06) నెలల కాల వ్యవధి గడువు ముగిసినందున, మెదక్ జిల్లా పరిధిలోని (103) వివిధ రకాల వాహనాలను, జిల్లా ఎస్.పి గారు నియమించిన బహిరంగ వేలానికి సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో తేదీ:21-08-2024 (బుధవారం) రోజున ఉదయం సమయం 09.00 గంటలకు మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అవుసులపల్లి బహిరంగ (స్క్రాప్ గా) వేలం పాట వేయబడును,ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని వేలం పాట ద్వారా వాహానాలు స్వాధీనం చేసుకున్న వారు వేలంపాట డబ్బులు చెల్లించి సంబంధిత వాహానాలను తీసుకుని వెళ్లాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు,వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు( కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదం పొందినది) ఇతర వివరాలు గల పత్రాలు వారి వెంట తీసుకొని రాగలరు. ఇతర వివరాల కోసం ఆర్.ఎస్.ఐ మహిపాల్ (8712657911), ఆర్.ఎస్.ఐ భవానీ కుమార్ (8712576301) గార్లను సంప్రదించాలని సంప్రదించాలని సూచించారు.

# సోదర భావానికి ప్రతీకగా ప్రతి ఏటా జరుపుకునే పండుగ రక్షాబంధన్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ బాలసదనం బాలికలు సుమారు 16 మంది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సోదర భావానికి ప్రతీకగా ప్రతియేటా జరుపుకునే రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని అన్నారు.రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు కలెక్టర్ తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం ఈ పండుగ విశిష్టత అని గుర్తు చేశారు.అక్కా,చెల్లెళ్ళ రక్ష తమ గురుతర బాధ్యత అని రక్షాబంధన్ కర్తవ్యాన్ని గుర్తు చేస్తుందన్నారు. సోదరభావంతో,ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే ఈ వేడుక భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని యావత్ ప్రపంచానికి చాటుతుందన్నారు.రాఖీ పౌర్ణమి వేడుక ప్రజల మధ్య ఆత్మీయతను మరింతగా పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, బ్రహ్మాజీ,డిసిపిఓ కరుణ, గంగాధర్, చైల్డ్ హెల్ప్ లైన్,భరత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు.

**-రామాయంపేట వ్యవసాయ శాఖ అధికారి రాజా నారాయణ.**




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: రైతు రుణమాఫీ 2024 సంబంధించి మూడు విడతల్లో రైతులకు చెందిన రుణమాఫీ ఖాతాలో నిధులు జమ కాబడినవి.కొన్ని సాంకేతిక కారణాలు అనగా బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నెంబర్లలో తప్పులున్నవి, పాస్ బుక్ నెంబర్లు లేనివి, బ్యాంకు ఖాతాల్లో ఉన్న పేర్లతో ఆధార్లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు వంటి కారణాలవల్ల మరి కొంతమంది రైతులకు చెందిన రుణ ఖాతాల్లో నిధులు జమకాబడలేదు. ఈ రైతులకు చెందిన విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్లు రేపటినుండి ఏర్పాటు చేసి రైతుల నుండి విజ్ఞప్తులను ఫిర్యాదులను తీసుకోవడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రెండు లక్షల పైబడి రుణం కలిగిన రైతులకు రెండు లక్షల పోగా మిగతా రుణం తిరిగి చెల్లించడానికి చాలామంది రైతులు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ రైతులకు సంబంధించి ప్రభుత్వం నుండి రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ఆదేశాలు వెలువడతాయని అప్పటివరకు రైతులు వేచి చూడాలని రుణమాఫీకి సంబంధించి ఎలాంటి విజ్ఞప్తులు సమస్యలు సందేహాలు ఉన్న మండల వ్యవసాయ అధికారులు సంప్రదించాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తెలిపారు. 12-12-2018 నుండి 09-12-2023 గడువు లోపు రుణం పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని జీవో నెంబర్ 567 ప్రకారం రైతులకు రుణమాఫీ అందుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విజ్ఞప్తుల విభాగాన్ని సందర్శించి తమ ఫిర్యాదులను అందించాలని రైతులను కోరడమైనది.

# ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమంగా చేపల చెరువులు నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**–గీకురు రవీందర్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి.**



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 19 చిగురుమామిడి మండలం, చిన్న ముల్కనూరు గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు శిఖములో నీటి విస్తీర్ణం పరిధిలో (ఎఫ్టిఎల్ ) అక్రమంగా చేపల చెరువులు నిర్మించారని, తక్షణమే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఫమేల సత్పతికి స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు, జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్ ఫిర్యాదు చేశారు. చిగురుమామిడి మండలం, చిన్న ముల్కనూరు గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు నీటి విస్తీర్ణం(FTL) పరిధిలో సర్వే నంబర్ 1907, 1927, 1928, 1940 భూములను కూనచ్చుల మహేందర్ లీజులకు తీసుకొని చేప పిల్లల పెంపకం చెరువులు నిర్మాణం చేసినారు. కూనచుల మహేందర్ టెండర్ల లో వాడుతున్న అన్ని సర్వే నంబర్లు కూడా పూర్తిగా 'పెద్ద చెరువు' నీటి విస్తీర్ణం ఎఫ్టీఎల్ (FTL) పరిధిలో కలిగి ఉన్నవి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మానాలు చేపట్టి స్థానిక మత్స్య కార్మికులను అన్యాయం చేస్తున్నాడు. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల సరఫరా పథకం టెండర్లలో పాల్గొని టెండర్లు దక్కించుకున్నాడు. ఇట్టి చేపల చెరువు నిర్మాణము ఎఫ్టిఎల్ (FTL) పరిధిలో ఉన్నాయని గతంలో అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ మత్స్యశాఖ అధికారులను, రెవెన్యూ అధికారులను, ఇరిగేషన్ అధికారులను తప్పు త్రోవ పట్టిస్తూ టెండర్లు దక్కించుకున్నాడు. అదేవిధంగా ఈ సంవత్సరం 2024–25 సంవత్సరంకుగాను రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ నిర్వహించిన టెండర్లలలో పాల్గొని కరీంనగర్ జిల్లాకు టెండర్ వేసి టెండర్లు దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. కూనచుల మహేందర్ మత్స్యశాఖ నిర్వహిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ టెండర్లలో పొందుపరిచిన సర్వే నంబర్లు గల భూమిలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎఫ్టిఎల్ పరిధిలో చేపల చెరువుల నిర్మాణం చేసిన కూనచ్చుల మహేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరము 2024– 25 సం.నకు గాను టెండర్లలో పాల్గొనే అవకాశం కల్పించద్దన్నారు.

# నాటి నుండి నేటి వరకు రక్షాబంధన్ తో కొనసాగుతున్న అన్నాచెల్లెల అనుబంధం

**–రక్షాబంధన్ పై ప్రత్యేక కథనం**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,19 : నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష, మనమందరము దేశానికి రక్ష ...అంటూ, అన్నకు చెల్లెలు రాఖీ కట్టి తన అనుబంధాన్ని నెమరు వేసుకుంటుంది. రక్షాబంధన్ పండుగ వేళ చెల్లితో రాఖీ కట్టించుకున్న అన్నా చెల్లెల అనుబంధం వెలకట్టలేనిది. ఈ పండుగ మధురస్మృతులు సంవత్సరం మొత్తం ఉంటాయనడంలో సందేహం లేదు. చెల్లి ఆత్మీయంగా కట్టిన రాఖిని అన్న పదిలంగా దాచుకుని వాటి మధురస్మృతులను తలుచుకుంటూ కష్టాలను లెక్క చేయకుండా అన్ని రంగాల్లో విజయం సాధించుకుంటున్నారని, అనేక మంది విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మన పూర్వీకులు హైందవ సాంప్రదాయం తెలియజేసిన ప్రకారం రక్షాబంధన్ యొక్క గొప్పతనం గురించి తెలుసుకుందాం. పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనమే నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి. రాఖీపౌర్ణమి చరిత్ర ద్రౌపది–శ్రీకృష్ణుని బంధం ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది , శ్రీకృష్ణుడికి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీ మహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడిందని మన పూర్వీకులు తెలియజేశారు.

(రక్ష బంధం మంత్రం : యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల") అనగా ఓ రక్షాబంధమా.. మహాబలవంతుడూ, రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరిస్తున్నాను అని రక్షాబంధన్ ప్రత్యేకతగా పేర్కొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ పండగ.

**–అక్క తమ్మునికి, చెల్లె అన్నకు రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకునే రక్షాబంధన్ పండుగ.**
**–రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ కు ఆయన సోదరి రాఖీ కట్టి చైర్మన్ దీవించారు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: హిందువుల పవిత్ర పండగ అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు అతి పవిత్రంగా భావించే రక్షాబంధన్ రోజున అన్న, తమ్ములకు అక్క చెల్లెలు రాఖీ కట్టి నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వాదాలు ఇస్తారు. అందులో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ కు ఆయన అక్క రాఖీ కట్టి, స్వీటు తినిపించారు.

## చిగురుమామిడి మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 19 చిగురుమామిడి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది అన్నా చెల్లెలు అనుబంధానికి అత్యంత పవిత్రంగా, పిలువ బడే ఈ పండుగ వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని ఒకరికొకరం తోడుగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ. మానవ సంబంధాలకు, ప్రేమ అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ అంటారు. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి అక్కకు అండగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను ఘనంగా జరుపుకొంటారు ఈ వేడుకల్లో సోదరి, సోదరిమణులు యువతులు చిన్నారులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు స్పెషల్ బస్సులు ఖేడ్ :డిపో



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట్ 19 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మూడు రోజులపాటు స్పెషల్ బస్సులు తిప్పడం జరిగినది. డిపో మేనేజర్ మల్లేశం మూడు రోజుల నుంచి జూబ్లీ బస్ స్టేషన్ లో ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు. ప్రయాణికులను ఎలాంటి ఇబ్బంది కలగకుండా బస్సులు తెప్పించుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేయడం జరిగినది మానిటరింగ్ కార్యక్రమం జేబీఎస్. లింగంపల్లి. పటన్ చెరువు సంగారెడ్డి జోగిపేట్. శంకరంపేట్ నారాయణఖేడ్ నందు పరిరక్షణ కు సూపర్వైజర్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా డిపో మేనేజర్ గారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు ఆర్టీసీ వారు అందరూ నారాయణఖేడ్ చుట్టుపక్కల ప్రాంత అక్కచెల్లెళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు

## తమ్ముడికి రాఖీ కట్టిన కాట్రియాల మాజీ ఉపసర్పంచ్ స్రవంతి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గిరిజన నాయకుడు సభావత్ సర్దార్ సింగ్ కు రాఖీ కట్టి తమ్మునికి స్వీట్, తినుబండారాలు ఇచ్చారు. సర్దార్ సింగ్ ను ఆశీర్వదించారు.

## అన్నా చెల్లి అనుబంధంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 దోమమండల గుండాల్ గ్రామంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది అన్నా చెల్లెలు కోళ్ల శ్వేత అనుబంధానికి అత్యంత పవిత్రంగా, పిలువ బడే ఈ పండుగ వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండుగ. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని ఒకరికొకరం తోడుగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ. మానవ సంబంధాలకు, ప్రేమ అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగ. అన్నా చెల్లెళ్ళు, మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ అంటారు. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి అండగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండుగను ఘనంగా జరుపుకొంటారు...

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 19:మన తెలుగు రాష్ట్రాల్లో అతి ముఖ్యమైన పండుగల్లో రాఖీ పండుగ ఒకటి. ఈ రాఖీని సోదర సోదరీమణులు అత్యంత పవిత్రమైన పండుగగా భావిస్తారు. ఒకరికొకరు అండగా ఉంటామని భరోసానిస్తూ రాఖీని సెలబ్రేట్ చేసుకుంటారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా, తోబుట్టిన వారు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారు. రాఖీ కట్టిన అక్కాచెల్లెళ్లకు సోదరులంతా తమ స్తోమను బట్టి గిఫ్ట్ ఇస్తారు. కొంతమంది విలువైన కానుకలు సమర్పించి అక్కాచెల్లెళ్లకు సర్ప్రైజ్ చేస్తారు. ఈ మేరకు రాఖీ పౌర్ణమిని సోమవారం చేర్యాల, మద్దూరు, దూళ్మిట్ట, కొమురవెల్లి మండలాల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకుని కానుకలు అందించారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. స్వీట్ షాపులు సైతం కిటకిటలాడాయి.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి అక్క తమ్ముళ్ల అనురాగానికి ప్రత్యేక రాఖీ పండుగ





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేక రక్షాబంధన్ రాఖీ పౌర్ణమిగా పిల్చుకునే ఈ పండుగ రోజు అన్నదమ్ముల చేతికి అక్క చెల్లెలు రాఖీలను కట్టడం ద్వారా తమ ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటారు దూది పోగతో ముడిపడిన దారం తడే కాదు బంగారపు బ్రాస్ లైట్ సైతం ప్రస్తుతం రక్షాబంధనగా నిలుస్తున్నాయి. పండుగలకు ప్రత్యేకం శ్రావణమాసం ఈ మాసంలో కురిసే చిరుజల్లులు పచ్చని పంట పొలాలతో ప్రకృతి కళకళలాడుతూ ఉంటుంది. దీనికి తోడు శ్రావణమాసం విశిష్టమైన మాసం కావడంతో ఈ మాసంలో వచ్చే పండుగలతో ప్రతి ఇంట పండుగ సంబరాలు మిన్నంటుతాయి శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమి కి ఘనమైన చరిత్ర ఉంది శ్రావణ పౌర్ణమి నాడు అక్క చెల్లెలు అన్నదమ్ములకు సంప్రదాయంగా రక్షలను రాఖీలను కట్టి సీట్ తినిపించడం సోదరుల కానుకలు ఇవ్వడం అనేది ఆనాటి నుండి వస్తున్న ఆచారం సంప్రదాయ పద్ధతులను అనుసరించి రాఖీ ధారణ చేసేవారు. సోదరీమణులు నుదుటి తిలకం దిద్ది మంగళ హారతి తీస్తారు అనంతరం రక్షణ కట్టడంతో సోదరులు కట్నాన్ని సమర్పిస్తారు. రక్షలను కడుతున్న సమయంలో నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి రక్షా అని నినాదాలను ఇస్తూ ఒకరికి ఒకరు రాఖీలు కడతారు. ఏది ఏమైనాప్పటికీ మనలోనే వైశ్య మూల్యాన్ని దూరం చేస్తూ మనవి బంధాలను పది కాలాలపాటు పదిలంగా ఉండేందుకు ఈ రక్షాబంధనం తోడ్పాటు నందిస్తుందని చెప్పవచ్చు.

# విజ్ఞప్తులు సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**–ప్రజావాణిలో 63 దరఖాస్తులు స్వీకరణ.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చే ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 63 విజ్ఞప్తులను స్వీకరించారు. అందులో రుణమాఫీ–22 , ధరణి –19, పింఛన్– 4, ఇతర సమస్యలు–22, మొత్తం –63 దరఖాస్తు వచ్చాయి. ఈ ప్రజావాణి లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**–ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం**
**–సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి**
**–గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు**
**–మర్కుక్ మండల ఎస్సై ఓ.దామోదర్**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 19, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందని,గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని,అవి 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి,డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని ,కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు కాబట్టి, అలా ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రైతుల యొక్క రుణమాఫీ సందేహాలను,విజ్ఞప్తులను మండల వ్యవసాయ అధికారులు స్వీకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: రైతు రుణమాఫీ కి సంబంధించిన సమస్యలపై జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రేపటినుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా ఆఫీస్ నందు ఉండి రైతుల యొక్క రుణమాఫీ సందేహాలను విజ్ఞప్తులను స్వీకరించాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు. రుణమాఫీ కి సంబంధించిన ఆధార్ మిస్ మ్యాచ్ ఫ్యామిలీ గ్రూప్ ఇన్ అగ్రికల్చర్ పాసుబుక్ సంబంధించి కరెక్షన్ చేయాల్సిన విధానం ఇంకా రుణమాఫీ సైట్ నందు రానందున అప్పటివరకు ఆధార్ కార్డు వివరాలు ఫ్యామిలీ మెంబర్స్ ఆధార్ కార్డు వివరాలు పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు సేకరించి ప్రత్యేక రిజిస్టర్ రేపటినుండి మైంటైన్ చేయాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ఆదేశించారు.

---

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి అక్క తమ్ముళ్ల అనురాగానికి ప్రత్యేక రాఖీ పండుగ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్ట 19: కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా తమ్మునికి రాఖీ కడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి...

# ట్రాఫిక్ కానిస్టేబుల్ లకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన

**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ట్రాఫిక్ సిగ్నల్, మరియు మెయిన్ చౌరస్తాలో విధులు నిర్వహించే సిబ్బందికి రోడ్డు ప్రమాదాల నివారణ, తదితర అంశాల గురించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అవగాహన ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని నీట్ యూనిఫామ్ తో విధులు నిర్వహించాలని సూచించారు. విధులు నిర్వహించే సమయంలో ఎవరైనా వృద్ధులు కానీ ఇతరులు కానీ రోడ్డు దాటేతందుకు ఇబ్బంది పడితే వెంటనే అక్కడికి వెళ్లి రోడ్డు దాటించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రమత్తంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ఈ చాలన్ పెట్టి కేసులు వేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించాలని 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి పంపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్ పడ్డప్పుడు ఎవరైనా సిగ్నల్ జంప్ చేసే ప్రయత్నం చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని సూచించారు. అనుకోని పకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు వెంటనే చేయవలసిన విధుల గురించి అవగాహన కల్పించారు. విజుబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బంది పడకుండా పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసే విధంగా రోడ్డు పై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయకుండా చూసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ప్రథమ చికిత్స తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ పోలీసుల సూచనలు సలహాలు పాటిస్తూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఏరి కోరి ప్రమాదాలు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రమాదంలో కాలు కానీ చెయ్యి కానీ ఏదైనా విరిగితే దాని బాధ అనుభవించిన వ్యక్తికి తెలుస్తుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. కోమటి చెరువు, సిద్దిపేట బైపాస్ రోడ్, రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ తదితర ప్రదేశాలలో బైక్ రైడ్ నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిబంధనలు ఉల్లంఘించి బైక్ రైడ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ ఉమేష్, ఏఎస్ఐ సదాశివరావు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ నిర్వహించిన సిద్దిపేట ఏసిపి




దుబ్బాక:ఆగస్టు19,(తెలంగాణ కెరటం)దుబ్బాక పట్టణంలో ఈనెల 13వ తేదీన తైబజార్ వసూలు చేసే వ్యక్తిపై ఒక మిఠాయి దుకాణం యజమాని భార్య దూషిస్తూ, దాడికి యత్నించిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ నెల 14న దుబ్బాక పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. దానిలో భాగంగా జరిగిన ఘటనకు సంబంధించి సిద్దిపేట ఏసిపి మధు ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాకలో విచారణ చేపట్టారు. పట్టణంలోని స్థానిక బస్టాండ్ ముందు ఉన్న శ్రీ బాలాజీ గోవింద్ మిఠాయి భండార్ దుకాణం వద్ద జరిగిన ఘటనకు సంబంధించి బాధితులు బావాజీ రమేష్, ప్రత్యక్ష సాక్షులు, కేసు నమోదు చేయబడిన ముగ్గురు వ్యక్తులు మోహన్ లాల్, మేకు దేవి, దేవారం నుంచి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి, నమోదు చేసుకున్నారు. అనంతరం దుబ్బాక పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్, ఎస్ఐ వి. గంగరాజు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి పాలాభిషేకం



తెలంగాణ కెరటం వికారాబాదు జిల్లా పరిగి ప్రతినిధి 19 కుల్కచర్ల మండలం పరిధిలోని బొంరెడ్డిపల్లిగ్రామంలోగ్రామఅధ్యక్షులునల్లమల్లమొగులయ్య, ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి మరియు శ్రీరామ్మోహన్ రెడ్డి [illegible] మాఫీ నిగ్గ చేటు ఏకాకాలంలో2లక్షలరుణమాఫీ చేయడం చాలా అభినందనియం .అంతే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం రెండు వందల యునిట్లవరకు కరెంటు ఐదు వందలకు గ్యాస్ సిలిండర్ ఇలా ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలకే ఇన్ని కార్యక్రమాలు. చాలా సంతోషకరమైని తెలిజేశారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుగ్గయ్య మాజీ సర్పంచ్ తనయుడు మరియు దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కృష్ణయ్య మరియు కమిటీ సభ్యులు వాటర్ మాన్ వెంకటయ్య డీజే దస్తయ్య నరసింహారెడ్డి బొక్క రవి ఒక్క నరేష్ పుట్టి కేశవులు దండు బాలయ్య పుట్టి శ్రీశైలం శ్రీనివాస్ బొక్క మొగులయ్య బచ్చయ్య మరియు హనుమంతు నర్సింలు రమేష్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు...

# సోదరభావంతో రక్షాబంధన్

**-ఆత్మీయత, అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ**



తెలంగాణ కెరటం కంగ్టి: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 19) మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రక్షాబంధను సోదర భావంతో నిర్వహించుకున్నారు. ఆత్మీయత, అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను సోదర సోదరీమణులు కనుల పండువగా నిర్వహించారు. అక్కా, చెల్లెల్లు దూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు చేరుకొని అన్నదమ్ములకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఒకరికొకరు రక్షగా ఉంటామంటూ మాట ఇచ్చి పుచ్చుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ, మిఠాయి దుకాణాలు కళకళలాడాయి. మండలాల్లోని అన్నిగ్రామాల్లో తమ తోబుట్టువులుగ్రామాల నుండి రావడంతో ప్రతి ఇంట పండుగా వాతావరణం నెలకొంది.

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి రాఖీ కట్టిన మంత్రి సీతక్క



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 రాఖీ పండుగను పురస్కరించుకుని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సితక్క ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి రాఖీ కట్టారు. ఈరోజు అసెంబ్లీలో రాఖీ పండుగ వేడుకలలో భాగంగా మంత్రి సితక్క,రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు పరిగిఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి...

# అక్రమ రేషన్ బియ్యం తరలింపు పై పోలీసుల ఉక్కుపాదం

**-23 క్వింటాళ్ల బియ్యం, ఒక బొలెరో, 2 టు విలర్లు సీజ్**




తెలంగాణ కెరటం ఆగస్టు 19 చింతల మానపల్లి ( కౌటాల ) : అక్రమంగా తరలిస్తున్న 23 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలో వివిధ మండలాలలో రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది. నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇతరుల దగ్గర తక్కువ రేటుకు కొని మహారాష్ట్రకు తరలించి దళారులు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారు. దీంతో చింతల మానెపల్లి పోలీసులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చింతలమానెపల్లి పోలీసులు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నారు. విస్తృత దాడులు నిర్వహిస్తున్నారు. తాజాగా చింతలమానెపల్లి మండలం రవీంద్రణగర్ వద్ద ఎస్ఐ ఇస్లవత్ నరేష్ అధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా అనుకోడా గ్రామానికి చెందిన రౌతు శంకర్ అనే వ్యక్తి బూలోరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. మరియు మండలంలో బూరేపల్లి గ్రామానికి చెందిన నక్క రవి మరియు పెరుగు తిరుపతి అనే ఇద్దరు వ్యక్తులు టూ విల్లర్ల పై అక్రమంగా తరలిస్తున్న 4క్వింటల్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. రెండు ద్విచక్ర వాహనాలు ఒక బోలోరో వాహనాలను సీజ్ చేసి ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇస్లవత్ నరేష్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ తోపాటు పోలిస్ సిబ్బంది పోశం, రాజేందర్, తిరుపతి ఉన్నారు.

## మాజీ జెడ్పీటీసి కోట్ల మైపాల్ కు సవాలు విసిరిన దౌల్తాబాద్ కాంగ్రెస్ యువ నాయకుడు-: కే చంద్రప్ప

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు19) దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్ సీఎం రేవంత్ రెడ్డి మీ తప్పుడు మాటలు మాట్లాడడ సరికాదని మీడియా ముందల కూర్చొ పబ్లిసిటీ కోసము ఒక సీఎంని ద్వేషిం హక్కు నీకు లేదని సీఎం రేవంత్ రె కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వా రైతులకు రుణమాఫీ రెండు లక్ష వరకు జరిగిందని కావాలంటే నువ్ కొడంగల్ చౌరస్తా కి వస్తావ దౌల్తాబాద్ చౌరస్తా కి వస్తావా రైతు దగ్గరికి వెళ్దామా బ్యాంకు దగ్గరికి వె అడుగుదామా రెండు లక్షల రుణమా



అయిందో లేదో నిజ నిజాలు బయటపడతాయి ఏదో నలుగురిని వేసుకొని హైదరాబాద్లో మీడియా ముందుకు కూర్చుని నీ పబ్లిసిటీ కోసం రైతుల మనోభావాలు దెబ్బ తీసేలా మాట్లాడొద్దని సీఎం రేవంత్ రెడ్డి మీద కూడా మాట్లాడడం సరికాదని రైతు రుణమాఫీ జరిగిందని రైతులతో పలికించగలమనీ సవాల్ విసిరాడు గత పదివేలుగా మీ ప్రభుత్వం రైతులకు రెండు లక్ష రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ చేసినందుకు మీ కుళ్ళు రాజకీయం చూపించొద్దని మాజీ జెడ్పిటిసి మహిపాల్ పై వ్యాఖ్యలు చేశాడు కాంగ్రెస్ యువ నాయకుడు కుమ్మరి చంద్రప్ప

# కేటీఆర్ కి రాఖీ కట్టిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19:రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ (కల్వకుంట్ల తారకరామ రావు)కి రాఖీ కట్టిన మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం 19 ఆగష్టు దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఫోటో అండ్ వీడియోగ్రఫీ యూనియన్ మండల అధ్యక్షులు బండారి సహదేవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు . ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే ఫోటో రంగంలో ఎన్నో అద్భుతాలు సృష్టించారని కొనియాడారు. ఆయన కృషి వల్ల ప్రపంచంలో కొన్ని కోట్లమంది జనాభా నేడు ఫోటోగ్రఫీ తో జీవనాధారం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తిప్పర్తి సీతన్న,వేల్పుల రమేష్, కుశనపెల్లి రాజేందర్, వేముల ఉదయ్, సాగర్, నవీన్, సంపత్,రంజిత్,రాజేష్,చందు,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19: రేపటి నుంచి ఓటర్ జాబితా నవీకరణ ( సవరణ) ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఓటర్ జాబితా నవీకరణ పై తాసిల్దార్లు, ఉప తాసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూతు స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వేను పకడ్బందీగా చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 లో భాగంగా ఓటర్ జాబితా తయారు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న జాబితాలో పేర్లు ఉన్నవారు శాశ్వతంగా ఎక్కడికైనా వెళ్లిపోయారా, చనిపోయారా, పేర్లలో తప్పులు ఉన్నాయా అనే అంశాలను బిఎల్వో లు తెలుసుకునే విధంగా చూడాలన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండి ఓటర్ జాబితాలో పేరు లేకుంటే వారి నుంచి దరఖాస్తు స్వీకరించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటర్ జాబితా ముసాయిదా ను అక్టోబర్ 29న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 10 వరకు ఇంటింటా సర్వే పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చూడాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 1500 మంది ఓటర్ల కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఒక కుటుంబం మొత్తం సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని కోరారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించాలని సూచించారు. మృతి చెందిన వారి పేర్లు తొలగించడానికి కుటుంబ సభ్యులకు నోటీస్ అందజేయాలని తెలిపారు. మృతి చెందిన వారి డెత్ సర్టిఫికెట్ నకలు తీసుకొని పేరును తొలగించాలని చెప్పారు. కొత్త ఓటర్ నమోదుకు ఆధార్ నెంబర్, పదో తరగతి మార్కుల జాబితా ఆధారంగా 18 ఏళ్ల నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటు హక్కు లేని వారు ఫారం- 6 లో బిఎల్ఓకు అందజేసి, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేపు మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో తాసిల్దార్లు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. వారి అభిప్రాయాలు తీసుకొని, అందరి జాబితా తయారీకి అందరి సహకారం ఉండేలా చూడాలన్నారు. వివిపి ఓటర్లు జాబితా నుంచి తప్పిపోకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మాజీ ప్రజా ప్రతినిధుల పేర్లు ఓటర్ జాబితాలలో ఉండే విధంగా చూడాలని చెప్పారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ మండలాల తహసిల్దార్లు, ఉప తాసిల్దార్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు.

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**-మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు సకాలంలో అందించాలి.**

**-ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.**

**-కౌడిపల్లి మండలం తునికి బీసీ పాఠశాల మరియు గురుకుల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.**





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: బీసీ పాఠశాల,కళాశాల ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కౌడిపల్లి మండలం తునికి బీసీ గురుకుల పాఠశాల మరియు కళాశాలను రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ ప్రకారం పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని సకాలంలో అందజేయాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిబాబు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి నీలం మధు కు ఆయన సోదరి రాఖీ కడుతున్న అక్క.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: గతంలో మెదక్ పార్లమెంట్ నుండి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పటాన్చెరువుకు చెందిన నీలం మధు ముదిరాజ్ కు ఆయన సోదరి రాఖీ రాఖీ కట్టి నీలం ముదిరాజును నిండు నూరేళ్లు ఉండాలని ఆమె ఆశీర్వదించారు. అనంతరం తినుబండారాలు, స్వీట్ తన తమ్మునికి వినిపించారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**-అన్నా చెల్లెలి అనుబంధం -జన్మజన్మలా సంబంధం...**



తెలంగాణ కెరటం:రాయపోల్ ప్రతినిధి: ఆగస్టు 19 రాయపోల్ మండల కేంద్రంలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలను అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలి అనుబంధం... జన్మజన్మలా సంబంధం... జాబిలమ్మకిది జన్మదినం... కోటి తారకల కోలాహలం...μ అంటూ ఎన్నో పాటలు అన్నాచెల్లెలి అనుబంధం గురించి వివరిస్తున్నాయి. అన్నయ్య లేదా తమ్ముడు తనకు ఎలాంటి కష్టం వచ్చినా తోడుగా నిలుస్తాడని చెల్లిలి నమ్మకం. తన అన్నకు ఎలాంటి నష్టం రాకూడదని, సమస్యల చిక్కుముడి నుంచి విడుదల కలగాలని, జీవితాంతం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ చెల్లెలు రాఖీని కడుతుంది. తన సంతోషాన్ని కోరుకొని రాఖీ కట్టిన చెల్లిలికి అన్నయ్య ఏదో ఒక కానుకను బహుకరించి చెల్లెలి ముఖంలో సంతోషాన్ని చూస్తాడు... నీకు ఎలాంటి కష్టం వచ్చినా ఈ అన్నయ్య ఉన్నాడమ్మ... నన్ను గుర్తు చేసుకో... నీకు ఒక ధైర్యంగా ఉంటాను అంటూ అన్నయ్య తన చెల్లెలికి ధైర్యం చెప్తాడు... సొంత తోబుట్టువులు లేకపోతే కుటుంబంలో లేదా తెలిసిన వారిలో ఎవరినైనా అన్నా అని పిలిచి రాఖీ కడితే వారి మధ్య అన్నాచెల్లిలి బంధం ఏర్పడుతుంది. అది రాఖీకి ఉన్న గొప్పతనం... మానవీయ సంబంధాలను పటిష్టం చేసేందుకు పరస్పర సోదర భావాన్ని, స్నేహ సౌరభాలను విరజిమ్ముతూ శాంతి సౌభ్రాతృత్వాలను పరిమళింపజేసే అపురూప వేడుక రక్షాబంధనం. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగను రాఖీ పౌర్ణమిగా కూడా పిలుస్తారు. తోబుట్టువుల మధ్య కల్మషం లేని బంధానికి గుర్తుగా, ఆత్మీయత అనురాగాల నడుమ అట్టహాసంగా జరుగుతోంది. సహోదర ప్రేమకు ప్రతిరూపంగా, ఆత్మీయ బంధాలకు సంకేతాత్మకంగా రక్షాబంధనం నిలుస్తోంది. నిద్రావస్థలో ఉన్న మానవీయ విలువలను తిరిగి సాక్షాత్కరింపజేస్తుంది.

సభ్య సమాజానికి సంస్కారాన్ని అందిస్తుంది. మానవత్వపు విలువలు కనుమరుగవుతున్న తరుణంలో రాఖీ సాటి మనుషులను ఓదర మానులుగా చూడాలన్న ఆకాంక్షను బలపరుస్తుంది. సంప్రదాయాలు ఉట్టిపడేలా దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకోనున్నారు.

# రామాయంపేటలో ముదిరాజ్ నాయకుల పండ్ల పంపిణీ.





తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు ముదిరాజ్, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయంపేట తుల్జా భవాని గ్రూప్ సభ్యులు,ముదిరాజ్ సంఘం సభ్యులు కలసి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు,ఆవాస విద్యాలయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ పిఎన్ఆర్ ట్రస్టు ద్వారా జిల్లాలో నిరుపేద వధువుల వివాహాలకు పుస్తె మట్టెలు కూడా అందజేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలకు తాము ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్నామనిపేర్కొన్నారు. ఆపదలో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం లాంటి అనేక రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మల గణేష్,రెడ్డమైన నరేష్, దాకి నాగేంద్ర, సద్దుల రాజు,చిలుక సురేష్,అక్కల నరేందర్,అక్కల రాజు,పోచమ్మల మహేష్,అక్కల నవీన్, పోచమ్మల సంపత్ అబ్రమైన సాయి,అక్కల పెద్ద నరేందర్,చింటూ,పోచమ్మల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తైబజార్ వ్యవస్థను రద్దు చేయాలి.

**-29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి క్రిష్ణ.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 19: అనాగరికంగా అనేక సంవత్సరాల నుండి తైబజారు పేరుమీద మెదక్ మార్కెట్ లో నిలువు దోపిడి చేస్తున్నారని 29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి క్రిష్ణ లు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాల్టీకి వచ్చే ఆదాయం కన్న తై బజారు పేరు మీద వసూళ్ళు నిరంకుషంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ అనాగకరిక చర్యలకు పాల్పడుతున్నారని,ఇది అక్షర సత్యం అని వారన్నారు. ఈ విషయంలో పలుమార్లు రైతులతో పాటు తాము నిరసనలు, రాస్తారోకోలు చేసిన విషయాన్ని కూడా ఆమె గుర్తు చేశారు. ఇప్పటి వరకు తైబజారు లేకుండా కొంత స్వేచ్ఛగా అమ్ముకుంటున్న కూరగాయ రైతులకు మళ్ళీ తైబజారు పేరుమీద వేధింపులు భరించలేరని ఆమె అన్నారు. ఈ మేరకు తై బజారు వేలం పాటను నిలిపివేయడానికి రైతుల పక్షపాతి,మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. రోహిత్ రావుకు వారు విజ్ఞప్తి చేశారు.

# ఇద్దరు పోలీసులపై వేటు!వికారాబాద్ :

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 వికారాబాద్ జిల్లా పూడూరు మండల బిజెపి అధ్యక్షుడు రాఘవేందర్ పై హత్యాయత్నం ఘటనలో ఇద్దరు పోలీసు సిబ్బంది పై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఈనెల 16 న రాఘవేందర్ పై హత్యాయత్నం జరిగిన సమయంలో కారులో హెడ్ కానిస్టేబుల్, హోంగార్డు ఉన్నారని బిజెపి నాయకులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనికి సంభందించిన సిసి ఫుటేజ్ లు కూడా సమర్పించారు. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన అధికారులు ప్రైవేటు వాహనంలో హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య,హోంగార్డు ఆంజనేయులు ఉన్నట్టు తేలడంతో వారిపై వేటు వేశారు. ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తు ఆదేశాలిచ్చారు...

# గిరిజన గురుకుల లో స్పాట్ అడ్మిషన్


19-08-2024.
గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్
నసుల్లాబాద్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర కళాశాల (బాన్సువాడ) నందు
ఇంటర్ ప్రథమ సంవత్సరంలో C.E.C-13, H.E.C-22 మరియు AGT (ఒకేషనల్)
01 మిగిలిన సీట్లకు 21-08-2024 రోజున స్పాట్ అడ్మిషన్స్ కలవని.
ఈ అవకాశాన్ని SC, ST, BC విద్యార్థుల ఎవరైన సద్వినియోగం చేసుకోగలరని
కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ E. మాధవరావు గారు పత్రిక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ కెరటం: నసురుల్లాబాద్ బాన్సువాడ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్ట్ 19 ) నసుల్లాబాద్ లోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర కళాశాల బాన్సువాడ నందు ఇంటర్ సంవత్సరంలో సి ఈ సి-13,హెచ్ ఈసీ-22 ఒకేషనల్ 01,మిగిలిన సీట్లకు 21-08-2024 రోజున స్పాట్ అడ్మిషన్ కలవని. ఈ అవకాశాన్ని ఎస్సీ.ఎస్టీ.బీసీ విద్యార్థులు ఎవరైనా సద్వినియోగం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఈ మాధవరావు ప్రతీక ప్రకటనలో తెలిపారు . పూర్తి వివరాల కోసం 9440033638 ఈ నెంబర్ కి సంప్రదించ గలరు .

# భారత్‌లో చొరబడిన 18 మంది బంగ్లాదేశ్ జాతీయుల అరెస్టు

బంగ్లాదేశ్‌లో ఘర్షణల నేపథ్యంలో అక్కడి ప్రజలు సరిహద్దులు దాటుతున్నారు. భారత్‌లో అక్రమంగా చొరబడుతున్నారు. ఇలా భారత్‌లో ప్రవేశించిన 18 మంది బంగ్లాదేశీయులను భద్రతా దళాలు అరెస్ట్ చేశాయి. త్రిపురలోని గోమతి జిల్లాలో బంగ్లాదేశీయులు ఉన్నారనే సమాచారం అందింది. దీంతో పలు చోట్ల పోలీసు బలగాలు, భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయి. 18 మంది బంగ్లా దేశీయులతో పాటు వారికి సహకరించిన ఐదుగురు భారతీయులను అరెస్ట్ చేశారు.

## దౌల్తాబాద్ మండలంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్న ఎంపీ డీకే అరుణ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ( ఆగస్టు19) భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు(ఎంపీ) డి కె అరుణ తేదీ 20-08-2024 రోజున మధ్యాహ్నం 12-30బీ కు దౌల్తాబాద్ మండలంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరు అవుతున్నారునీ. కావున దౌల్తాబాద్ మండలంలోని అన్ని బూత్ అధ్యక్షులు, మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరు కాగలరని సతీష్ ముదిరాజ్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తెలపరు.

# ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారి కి రాఖీ కట్టిన సోదరి





తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 19 ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ , ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, జీత్తు షేట్కార్ గార్లకు హైదరాబాద్ లోని వారి స్వగృహంలో సోదరి ప్రవీణ బస్నాలే రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు..అన్న చెల్లెళ్ళ అనుబంధం,ఆత్మీయ అనురాగలకు మారు పేరు రాఖీ పౌర్ణమి పండుగ అన్ని ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ అన్నారు సోదర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# అంకాలమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ముదిరాజ్ ఆరద్య దైవం అయినా అంకాలమ్మ బోనాల పండుగ ఉత్సవాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనం కుండను తలపై ఎత్తుకొని అంకాలమ్మ గుడి వరకు డప్పు వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. కొంతమంది మహిళలు అమ్మవారు పూనకం వచ్చి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణ కౌన్సిలర్ లు ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించిన కామారెడ్డి పట్టణ సీఐ చంద్ర శేఖర్ రెడ్డి...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19: కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భముగా పీఎస్ లో ఉన్న ఉమెన్ ఆఫీసర్లు పోలీస్ సిబ్బంది కి, అధికారులకు రాఖీలు కట్టడం జరిగిందని కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు...

## మంత్రి కొండా సురేఖ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి: ఆగస్టు 19 అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ గౌరవ మంత్రి కొండా సురేఖను కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. హైదరాబాద్ లో ఆమెను నియోజకవర్గ నాయకులతో పాటు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వారితో పాటు మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్, దొమ్మాట గ్రామ అధ్యక్షుడు బొరోల్ల స్వామి ఉన్నారు.

# ఆత్మీయత,అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ

**-ప్రజ్ఞాపూర్ 16 వ వార్డు అధ్యక్షులు దాకని బిక్షపతి**



తెలంగాణ కెరటం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 19, గజ్వేల్ నియోజకవర్గంలో సోమవారం రక్షాబంధను ప్రజలందరూ సోదర భావంతో నిర్వహించుకున్నారు. ఆత్మీయత,అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను సోదర సోదరీమణులు ప్రతి ఇంటా ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కా,చెల్లెల్లు దూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు చేరుకొని,అన్నదమ్ములకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఒకరికొకరు రక్షగా ఉ ంటామంటూ మాట ఇచ్చి పుచ్చుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ లో రాఖీ,మిఠాయి దుకాణాలు కళకళలాడాయి. మండలాల్లోని అన్నిగ్రామాల్లో తమ తోబుట్టువులు గ్రామాల నుండి రావడంతో ప్రతి ఇంట పండుగా వాతావరణం నెలకొంది. ఈ సందర్బంగా 16వ వార్డు అధ్యక్షులు డాకని బిక్షపతి మాట్లాడుతూ అన్నా చెల్లెలి అనుబంధం,అనేది జన్మ జన్మల సంబంధం అని అన్నారు. అన్నయ్య లేదా తమ్ముడు ఉంటే,అక్క లేదా చెల్లికి ఎలాంటి కష్టం వచ్చిన తోడుగా నిలుస్తాడని అది ప్రజలందరి నమ్మకమని అన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**-మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు సకాలంలో అందించాలి**
**-ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**
**-కౌడిపల్లి మండలం తునికి బీసీ పాఠశాల మరియు గురుకుల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 19 మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి బీసీ పాఠశాల, కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ ప్రకారం పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని సకాలంలో అందజేయాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిబాబు, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఈగలపెంట పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న శ్రీను విధులు ముగించుకొని వస్తుండగా అచ్చంపేట పట్టణ సమీపంలో రెండు ద్విచక్ర ఎదురెదురుగా వాహనాలు ఢీ కొన్న సంఘటనలో కానిస్టేబుల్ శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు.

# బౌద్ధ శ్రావణ పౌర్ణమిపై ప్రవచనం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 19 బౌద్ధ సంప్రదాయంలో "వర్షా వాసం" (జూలై మాసం నుంచి ప్రారంభం) అనేది చాలా ప్రాముఖ్యత చెందిన మాసం. తదనంతరం శ్రావణ (ఆగస్టు) మాసం అనేది బౌద్ధ బిక్షువులకు ఉపాసకులకు ముఖ్యమైనదని తథగాత్ గౌతమ బుద్ధుడు సుత్తా పీఠికను అంటే తమ ధమ్మాన్ని శ్రమానులకు మరియు గృహస్తులకు బోధించిన సందేశ మాసంగా బుద్ధిస్తులు గుర్తిస్తారన్న విషయాన్ని భంతే ధమ్మ రక్షిత ప్రవచించారు. సోమవారం ఉదయం నిజమాబాద్ జిల్లా తిమ్మాపూర్ గ్రామ శివార్ లో గల మోక్షానంద బుద్ధ విహార్ లో శ్రావణ మాసం యొక్క విశిష్టతలపై పాళీ భాష పండితులు భంతే ధమ్మ రక్షిత ప్రజలకు బోధించారు. ప్రతి గృహస్తుడు నిత్యజీవితంలో శాంతి సమృద్ధి ధర్మబద్ధంగా జీవించాలంటే బౌద్ధ ధమ్మని ఎలా పాటించాలి, సమాజంలో ధర్మాన్ని ఎలా ప్రచారం చేయాలనే అంశాల్ని సవిస్తరంగా ఆయన వివరించారు. అనంతరం ముంబై నుంచి విచ్చేసిన బహుజన నాయకులు నాగ్ సేన్ మాలజీ తన తండ్రి మరణానంతరం బౌద్ధ సంప్రదాయం ప్రకారం భిక్షువులకు ఇచ్చే "చివర్ దానం" (ధరించే కాషాయ వస్త్రాలు) భంతేజీ కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మూగ ప్రభాకర్, జాంభవ చమార్, రాంపూర్ రత్నాకర్, మామిడి రవికుమార్ , జర్నలిస్టులైన సమ్రాట్ అశోక్, అంగులి మాలజీ పాల్గొన్నారు.



## బుడుగు బలైన వర్గాల ఆశ జ్యోతి మానవుని జయంతి ఘనంగా నిర్వహించిన దాదాపూర్ గౌడ సంఘ నాయకులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 దోమ మండల్ దాదాపూర్ గ్రామంలో 17వ శతాబ్దపు బహుజన నాయకుడు , సామాజిక న్యాయాన్ని అవలంబించిన సామాజికకర్త, మొఘల్ చక్రవర్తులతో పోరాడి గోల్కొండ రాజ్యాన్ని ఛేదించి 7 నెలలపాటు పరిపాలించి , అధికారం ఎవడబ్బ సొత్తు కాదు అని, జమీందార్లను,సుబేదార్లను ఎదిరించి , డబ్బులున్న దనవంతులను దోచుకొని ,పేద ప్రజలకు పంచి పెట్టిన ప్రదాత అయిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఈ రోజు దాదాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో A.కాశయ్య గౌడ్, కిష్టమోను చందర్, గఫ్ఫార్ ఖాన్, రాములు గౌడ్,వెంకటయ్య గౌడ్,ఈశ్వర్ సిద్ధి,డబ్బు గోపాల్, P. వెంకటయ్య గౌడ్, దుద్యాల శేఖర్,A.శేఖర్ గౌడ్,B.జశ్వంత్,A. చంద్రయ్య గౌడ్,K శేఖర్ రెడ్డి , అశోక్ గౌడ్,P శ్రీనివాస్,చాకలి శమలయ్య,A .వెంకటయ్య గౌడ్,గుండ్లపల్లి దస్తయ్య, గురుగౌడ్, శంకర్ గౌడ్,R,కృష్ణ, B. మహేష్, ఎండీ హస్సేన్,మంగలి శివ,D కిట్టు లు పాల్గొన్నారు...

# 21వ తేదీన భారత్ బందును విజయవంతం చేయండి:

**-వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ పదర మండలాలల్లో తిరుమలాపూర్, మాధవానిపల్లి,లక్ష్మాపూర్, కుమ్మరోని పల్లి, ఈధుల బావి, పదర, ఎమిరెడ్డిపల్లి, జంగం రెడ్డిపల్లి,కలుములోని పల్లి, ఎల్మపల్లి,మాచారం, వెంకటేశ్వర్ల భావి,తుర్కపల్లి, మన్ననూర్ గ్రామాలలో యస్సీ,యస్టీ ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన సుప్రీం తీర్పును నిరసిస్తూ అగస్టు 21 న జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయాలని అన్ని గ్రామాల మాల కుల పెద్దలను యువతను కలిసి వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి నేతలు భారత్ బంద్ గురించి తెలియజేసి పెద్ద మొత్తంలో పాల్గొని మాలల సత్తా చాటి విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పెరుముల రాజేష్, ఎల్లికంటి శ్రీనివాసులు,బండపల్లి మల్లేష్, సామ అనిల్, గోరటి హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## అన్న చెల్లెమ్మలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు పట్లోళ్ల సర్వేశ్వర్ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 దోమ మండల గుండాల గ్రామ అన్న చెల్లెలు,అక్క తమ్ముడు బంధానికి ప్రతీక రక్షాబంధన్ వేడుక.తోబుట్టువుల మధ్య బంధాన్ని మరింత బలపరిచేది రాఖీ పౌర్ణమి సోదరుడు బాగుండాలి అని సోదరి ఆకాంక్షిస్తూ ఆమెకు ఎప్పుడూ అండగా ఉంటానని సోదరుడు భరోసా ఇస్తాడు. ఇదే రక్షాబంధన్. తోబుట్టువులతో ప్రేమగా మెలగాలని పెద్దలపట్ల వినయ విధేయతలతో ఉండాలని సూచిస్తుంది రాఖీ పండుగ.తెలంగాణ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన బలబీమసేనుడు ...

# మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కి రాఖీ కట్టిన మాజీ జెడ్పీటిసి ఎనగందుల అమిత



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ఆగస్టు 19 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ ఏర్గట్ల ఉమ్మడి మండలాల మాజీ జెడ్పీటిసి ఎనుగందుల అమిత పూర్ణానందము రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం రోజు వేల్పూర్ మండల కేంద్రంలో గల మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి రాఖి కట్టడం జరిగింది అదేవిధంగా గడిచిన 10 సంవత్సరాలలో మోర్తాడ్ మరియు ఏర్గట్ల మండలాలకు ఎన్నో అభివృద్ధి పనుల కొరకు నిధులను మంజూరు చేశారని ప్రస్తుతం కూడా మండలాల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యేగా మీ వంతు సహకారం ఉండాలని మాజీ జెడ్పీటిసి అమిత పూర్ణానందం కోరారు.

# కౌడిపల్లిలో ఘనంగా యజ్ఞోపవీత (గాయత్రి ధారణ) మహోత్సవం



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి ఆగస్టు 19 మెదక్ జిల్లా కౌడిపల్లి లో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజరాల పున్నమ్మ సందర్భంగా సోమవారం యజ్ఞోపవీతం (జంధ్యాధారణ) మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిష్కె నర్సింలు ఆధ్వర్యంలో పద్మశాలీలు కౌడిపల్లిలోని పద్మశాలి సంఘం భక్త మార్కండేయ మహర్షికి ఆలయ నిర్మాణ స్థలం వద్ద మార్కండేయ మహర్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో సామూహిక యజ్ఞోపవీతం (జంధ్యాలు) ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా యువత ఉపాధ్యక్షులు సంబరపు తిరుమలేష్, నాయకులు పద్మ దుర్గయ్య, పోల జనార్ధన్, మంత్రి కృష్ణ, మంత్రి ఆంజనేయులు, సగ్గం భీమేష్, బొడ్డు యాదగిరి, పద్మ సత్యనారాయణ, పోల లక్ష్మణ్, మంత్రి గంగారాం, పిష్కె శ్రీనివాస్, పోల శ్యామ్, ఆరగొండ నర్సింలు, ఆర్ యం పి శ్రీను, బి పెంటయ్య, పద్మ శంకర్, పొన్న వెంకట్, వెంకటేశం సార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**-మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 19: ఎస్సి వర్గీకరణ అధికారాన్ని రాష్ట్రాలకు సుప్రీం కోర్ట్ ఇస్తూ ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఈ నెల 21న చేపట్టిన భారత్ బంద్ ను జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బంద్ లో అన్ని వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలను స్వచ్ఛందంగా పాల్గొని తమకు సహకరించాలని కోరారు. సుప్రీం కోర్ట్ తీర్పు ను వెనక్కి తీసుకొనే వరకు మాల ఉప సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కమలాపురం కిష్టయ్య, గుస్కా రాందాస్, పుట్ట యాదయ్య,కాటం శ్రీనివాస్, పుట్ట రాజు,మల్లికార్జున్, రాజశేఖర్, రవీందర్,శ్రీరామ్ వెంకటేష్, పృథ్వీరాజ్,చందా శ్రీకాంత్,అడ్వకేట్స్ నీరటి వెంకటేష్, గుస్కా వెంకటేష్,కొలుపుల రవి, బరిగల ఐలయ్య, చీరలు పట్టిన యూత్ అధ్యక్షులు బుట్టి సాయికుమార్, కాటం రాజశేఖర్, కొలుపుల రాజు, కమలాపురం శేఖర్, కాటం మహేష్, వలివే భరత్, కమలాపురం కిరణ్, బడుగు సంపత్తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన 15వ వార్డు కౌన్సిలర్ వనిత రామ్మోహన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19: ఏడిస్తే ఊరాడించి ఆకలేస్తే తినిపించి మన సంతోషం కోసం ఆహర్నిషాలు శ్రమించే వాళ్లే తొడ పుట్టిన వాళ్లు అన్నా చెల్లి అక్క తమ్ముళ్ల కు రక్షబంధన్ శుభాకాంక్షలు తెలిపిన 15వ వార్డు కౌన్సిలర్ వనిత రామ్మోహన్ తెలిపారు...

# రాఖీ కట్టి హెల్మెట్ బహుమతిగా ఇచ్చిన చెల్లి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 19 : నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలో వ్యాప్తంగా అన్న చెల్లెళ్ళ, అక్క తమ్ముళ్ల ఆత్మీయ బంధం రాఖీ పౌర్ణమి. ఈ సందర్భంగా అన్నయ్య కు రాఖీ కడుతూ హెల్మెట్ బహుమతిగా ఇచ్చిన చెల్లి,సంబంధాలను పటిష్టం చేస్తూ సోదరా ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే రక్షాబంధన్ సంప్రదాయభద్ధమైన మానవ విలువలను ఆధునిక యుగంలో రాఖీ పౌర్ణమి విశిష్టతాను చాటి చెబుతూ సోదర ప్రేమ ప్రతిష్టతకు దోహదపడుతుంది..సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండగను ఘనంగా ప్రతి ఇంట్లో సంతోషంగా జరుపుకుంటున్నారు.. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ముళ్లకు అనురాగంతో చేతికి రక్ష బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం.వెలకట్టలేని బంధాలను వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షబందన్.

# అసత్య ప్రచారాలతో రైతులను ఆగం చేస్తున్న ప్రతిపక్షాలు

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 19 : రుణమాఫీ పై ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తూ రైతులను ఆగం చేస్తున్నారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మూడు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ అమలు చేయడంతో దిక్కుతోచని బీఆర్ఎస్ నాయకులు సాంకేతిక కారణాలతో రుణ మాఫీ పొందలేకపోయిన రైతులను రోడ్ల మీదికి ఎగదోస్తున్నారని ఆయన విమర్శించారు. రుణ మాఫీ చేసినా కూడా బీఆర్ఎస్ నాయకులు రైతులను రోడ్ల మీదకి రప్పించి ధర్నాలు చేయిస్తున్నారని, ఈ పాపం ఊరికే పోదని, రైతులు వాస్తవాలను గ్రహించాలని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావద్దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. రైతు రుణమాఫీ విషయంలో ఎలాంటి గందరగోళానికి తావు లేదని, అర్హులైన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రెండు లక్షల లోపు రుణాల వరకు అర్హులైన రైతులకు సంబంధించిన రుణాలను ఆగస్టు 15వ తేదీన మాఫీ చేసిందని, రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమ చేయడం వల్ల దాదాపు 22 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని, దీనికి ముందు జులై 18న రూ.లక్ష లోపు రుణాలు, అదే నెల 30న రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిందని ఆయన వివరించారు.



రైతు రుణ మాఫీ పై 31 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం రూ.18 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ కోసం వెచ్చించినట్టుగా ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నారని, రైతులు ఈ ప్రచారాన్ని నమ్మవద్దని, రుణమాఫీ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన విధి విధానాల ప్రకారం చివరి విడతలో రెండు లక్షలకు మించి రుణాలున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతాలు, ఆధార్ నెంబర్లు, పాసు పుస్తకాలు సరిగా ఉన్న రైతులందరికీ రుణమాఫీ జరిగిందని, ఇందులో సందేహాలకు తావులేదని, బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నెంబర్లలో తప్పులున్నవి, పాస్ బుక్ నెంబర్లు లేనివి, బ్యాంకు ఖాతాల్లో ఉన్న పేర్లతో ఆధార్ లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటినీ సరి చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. స్థానిక ఖాతాల్లో డబ్బు జమ కాని రైతులు సంబంధిత మండల వ్యవసాయ అధికారిని కలిసి తప్పిదాలను సరి చేసుకుంటే ఆయా రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులను ప్రభుత్వం జమ చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు. రెండు లక్షల లోపు రుణమున్నప్పటికీ, మాఫీ కాని రైతులెవరైనా ఉంటే ఆ బ్యాంకు బ్రాంచీ ఉన్న మండలం వ్యవసాయ అధికారిని కలిసి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. నెల రోజుల్లో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులన్నింటినీ వ్యవసాయ శాఖ పరిష్కరిస్తుందని ఆయన తెలిపారు.

# అనకాపల్లి ఘటన.. హాస్టల్ నిర్వాహకుడు అరెస్ట్

అనకాపల్లి కోటవురట్లలో విద్యార్థుల మృతి ఘటనలో హాస్టల్ నిర్వాహకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిర్వాహకుడు కిరణ్ కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ దీపిక వెల్లడించారు. కిరణ్ కుమార్‌పై హత్య కేసు నమోదు చేసినట్లు చెప్పారు. హాస్టల్‌లో 86 మంది విద్యార్థులు ఆహారం తీసుకున్నట్లు నిర్ధారణ అయిందన్నారు.



# విద్యార్థుల ప్రతిభను ప్రోత్సాహించే ఇన్స్పైర్ మనాక్ పోటీలు.

- వివరాలు నమోదు చేసేందుకు సెప్టెంబర్ 15 చివరి తేదీ.
- జిల్లాలో విద్యార్థుల ప్రాజెక్టుల నమోదుకు అనాసక్తి చూపుతున్న సైన్స్ ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్లు.
- ఇప్పటివరకు కేవలం 128 ప్రాజెక్టులు మాత్రమే నమోదు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19): విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఒక వేదిక కావాలి. అటువంటిదే ఇన్నోవేషన్ ఇన్స్పైర్ వేడుక.. ఇది వారికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇది విద్యార్థులు వారిలో ఉన్న ప్రతిభను వెలితీసేందుకు ఉపయోగపడుతుందని, విద్యార్థుల చిట్టి బుర్రలలో అనేక సృజనాత్మక అంశాలు దాగి ఉంటాయని,. తాము ఉంటున్న పరిసరాలు, నేర్చుకున్న విషయాలు, చూసిన సమస్యలకు పరిష్కార మార్గాలను కనిపెడుతూ ఉంటారు. అలాగే వివిధ విషయాలపై వారికున్న అవగాహన కూడా కొత్త ఆవిష్కరణలకు దారి చూపుతుంది. అయితే వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఒక వేదిక కావాలి. ఇన్నోవేషన్ ఇన్స్పైర్ వేడుక వారికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతోందని, ఏటా ప్రతిష్టాత్మకంగా.. ఁంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ ఏటా ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, రాష్ట్ర సాంకేతిక మండలి సహకారంతో పాఠశాల విద్యార్థుల కోసం ఈ సరికొత్త వేదికను రూపొందించారు. దీనిలో అన్ని ప్రభుత్వ అనుబంధ విద్యాసంస్థల్లో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు, వారికి బోధించే ఉపాధ్యాయులతో కలిసి పాల్గొనే అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా 2024 %-% 25 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ మనాక్ పోటీలకు విద్యార్థుల నుంచి ప్రాజెక్టులను ఆహ్వానిస్తున్నారు. దీని కోసం 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు తరగతికి ఒకరు వంతున పాఠశాలకు ఐదు ప్రాజెక్టులను నమోదు చేసుకునే అవకాశముంది. 2008 %-% 09 నుంచి ఏటా నిర్వహించే ఇన్స్పైర్ మనాక్ పోటీలకు ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ల పాఠశాలల నుంచి ప్రాజెక్టులను ఆహ్వానిస్తున్నారు. ప్రాజెక్టులను పంపండిలా.. డబ్ల్యు డబ్ల్యు డాట్ ఇన్స్పైర్ అవార్డు అండ్ డిస్ట్రిక్ట్ గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్ లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న పాఠశాల లాగిన్ ద్వారా సెప్టెంబర్ 15 తేదీలోపు పాఠశాల విద్యార్థులు వారి ఆలోచనలకు అనుగుణంగా రూపొందించిన ప్రాజెక్టుల వివరాలను నమోదు చేయాలి. అవార్డుకు ఎంపికైన ప్రతి విద్యార్థి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తమ ప్రాజెక్టును ప్రదర్శించేందుకు వీలుగా రూ.10 వేల పారితోషకం అందిస్తారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన బాల శాస్త్రవేత్తలకు రూ.25 వేల వరకూ తమ ప్రాజెక్టును మెరుగుపర్చుకునేందుకు శాస్త్ర సాంకేతిక శాఖ అదనపు నిధులు కేటాయిస్తుందని, ఇన్స్పైర్ మనాక్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి భవన్, జపాన్ సందర్శన అవకాశాలతో పాటు ఇంజినీరింగ్ కళాశాల విద్యలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని. జాతీయ స్థాయికి ఎంపికై న ప్రాజెక్టుకు పేటెంట్ లభించే అవకాశం కూడా ఉందని. గత సంవత్సరం అచ్చంపేట హై స్కూల్ విద్యార్థిని అంజలి చేసిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయి కి ఎంపిక అయిన విషయం తెలిసిందే.పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారిని 6302538858 ఫోన్ చేసి సంప్రదించవచ్చు. దరఖాస్తు చేసుకునే విధానం తొలుత పాఠశాల స్థాయిలో ఐడియా కాంపిటేషన్ నిర్వహించాలి. స్థానిక సమస్యను పరిష్కరించేలా ఐడియా ఉండాలి. తరగతి వారీగా ఉత్తమ ఆలోచనను ఎంపిక చేసి, ఆలోచనకు అవసరమైన ప్రాజెక్టును రూపొందించాలి. విద్యార్థి పేరు, తండ్రి పేరు, తరగతి వివరాలు నమోదు చేయాలి. విద్యార్థికి సంబంధించిన బ్యాంకు ఖాతా నంబరు, ఆధార్ నంబరు ఎంటర్ చేయాలి. విద్యార్థి ప్రాజెక్టు సంక్షిప్తంగా, రాత పూర్వకంగా పొందుపర్చి, సంబంధిత రైటప్ వెబ్‌సైట్‌లో ఎంటర్ చేయాలి. ప్రాజెక్టు పేరు, శాస్త్ర సాంకేతికతకు సంబంధించిన అంశాలు ఉండేలా చూసుకోవాలి. ప్రాజెక్టుల ఎంపిక రెండు నెలల్లో పూర్తి చేసి జిల్లా స్థాయిలో ప్రకటిస్తారు.తర్వాత వాటిని రాష్ట్ర స్థాయికి ఎంపికకు పంపిస్తారు. ఎంపికై న ప్రాజెక్టుకు ప్రయోగ నిమిత్తం బ్యాంకు ఖాతాలో రూ.10 వేలు జమ చేస్తారు. దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 15 తేదీ వరకూ గడువు ఉందని. జిల్లాలో నమోదుపై ఆసక్తిని చూపని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సైన్సు ఉపాధ్యాయులు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో గత విద్యా సంవత్సరంలో కేవలం 200 పాఠశాలల నుంచి 825 ప్రాజెక్టులు నమోదయ్యాయని. నమోదు ప్రక్రియ ప్రారంభమై నెల రోజులు దాటిన కూడా ఇప్పటికీ కేవలం 128 విద్యార్థుల ప్రాజెక్టులు మాత్రమే నమోదు అయ్యాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో అన్ని మాధ్యమాల పాఠశాలలు 600 పైగా ఉన్నాయి. 2000 మంది విద్యార్థుల ప్రాజెక్టులు జిల్లా నుండి నమోదు చేయించేందుకు వీలుంది.కానీ జిల్లాలో ప్రభుత్వ ప్రాథమికున్నత 257, ప్రైవేటు హై స్కూల్ 159 , కేజీబీవీలు 20 , రెసిడెన్షియల్ పాఠశాలల 103 ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రాజెక్టుల నమోదు పట్ల ఆసక్తిని చూపకపోవడం వల్ల విద్యార్థుల ప్రతిభ బయటపెట్టే ఆస్కారం లేకుండా పోతుందని తల్లిదండ్రులు బాధపడుతున్నారు.ఎంపికైన ప్రాజెక్టులను తయారు చేసిన విద్యార్థుల ఖాతాలో ఒక్కొక్కరికి రూ.10 వేల వంతున ప్రాజెక్టు రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం నుండి డబ్బులు జమవుతాయి. అత్యధిక ప్రాజెక్టులు రిజిస్టర్ అయినప్పటికీ ప్రాజెక్టుల రూపకల్పనలో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తున్నాయని, అందువల్లనే ఎంపికయ్యే ప్రాజెక్టుల సంఖ్య తక్కువగా ఉంటోందనే విమర్శలున్నాయి. ప్రాజెక్టులో సృజనాత్మకత, నాణ్యత లోపించడంతో దీనికి కారణంగా తెలుస్తుంది. 2024 %-% 25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత, కేజీబీవీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల తో కలిపి జిల్లాలో మొత్తం 540 పైగా పాఠశాలలున్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి కనీసం మూడు, ఉన్నత పాఠశాలల నుంచి కనీసం ఐదు ప్రాజెక్టులు నమోదు చేస్తే జిల్లా నుంచి 2000 పైగా ప్రాజెక్టులు నమోదు చేస్తే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు కేవలం ఇప్పటి వరకూ 128 ప్రాజెక్టులు నమోదు చేయడంపై ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యాజమాన్యం సైన్స్ ఉపాధ్యాయులు ప్రాజెక్టుల నమోదు పట్ల ఆనాసక్తిని చూపడం వారి చిత్తశుద్ధికి నిదర్శన అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



### విద్యార్థులకు చక్కని అవకాశం

విద్యార్థులు తమలోని సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించేందుకు ఇన్స్పైర్ మనాక్ ఒక చక్కని అవకాశం. ఈ పోటీలో విద్యార్థులందరూ పాల్గొనేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలి. జిల్లా నుంచి అత్యధికంగా నామినేషన్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్‌లో గొప్ప శాస్త్రవేత్తలను కలుసుకునే అవకాశం లభిస్తుంది. ఇన్స్పైర్ మనాక్ ప్రాజెక్టుల రూపకల్పన పై త్వరలోనే సైన్స్ ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తాం. విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుని బాల శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఇది చక్కటి అవకాశం. విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలకు పదును పెడితే, ఉత్తమ ప్రాజెక్టులు ఆవిష్కృతమవుతాయని విద్యాశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు మాట్లాడుతూ

### సైన్స్ ఉపాధ్యాయులు కీలకం

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసేలా ప్రోత్సహించాలి. ఈ అద్భుతమైన అవకాశాన్ని అందిపుచ్చుకునేలా వారిని తీర్చిదిద్దాలి. ముఖ్యంగా సైన్స్ ఉపాధ్యాయులు ఎక్కువ బాధ్యత తీసుకోవాలి. రాష్ట్ర స్థాయిలో పోటీ పడేలా ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలని.జిల్లా నుండి అత్యధికంగా విద్యార్థుల ప్రాజెక్టులు నమోదైతే నమోదు శాతంలో 10 శాతం ప్రాజెక్టుల కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ నుండి అనుమతి లభిస్తుందని జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు అన్నారు.

# టీమిండియా చరిత్ర సృష్టించిన మైదానంలో ఇకపై మ్యాచ్‌లు బంద్..

బ్రిస్బేన్‌లోని గాబా మైదానం అనేక చారిత్రాత్మక టెస్ట్ మ్యాచ్‌లకు సాక్షిగా నిలిచింది. ఇప్పటి వరకు ఇక్కడ ఎన్నో అద్భుతమైన టెస్టు మ్యాచ్‌లు జరిగాయి. ఇయాన్ బోథమ్ ఇక్కడ తన చివరి గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు. దివంగత షేన్ వార్న్ కూడా ఇక్కడ తన కెరీర్‌లో అత్యుత్తమ స్పెల్ బౌలింగ్ చేశాడు. పీటర్ సిడిల్ తన పుట్టినరోజున ఇక్కడ హ్యాట్రిక్ సాధించాడు. ఇది కాకుండా, 2021 టెస్ట్ సిరీస్‌లో ఆస్ట్రేలియాను ఓడించి భారత్ చరిత్ర సృష్టించింది. అయితే, ఇప్పుడు గబ్బాలో టెస్ట్ క్రికెట్ భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ESPN Cricinfo ప్రకారం, క్వీన్స్‌లాండ్ ప్రభుత్వం క్రికెట్ ఆస్ట్రేలియాతో కేవలం రెండేళ్ల పాటు హోస్టింగ్ ఒప్పందంపై సంతకం చేసింది. అంటే, భారత్‌తో జరగనున్న టెస్టు సిరీస్, వచ్చే ఏడాది యాషెస్ సిరీస్ తర్వాత గబ్బా మైదానంలో టెస్టు మ్యాచ్‌లు నిర్వహించడం కష్టం. దీని తర్వాత ఈ మైదానంలో టెస్ట్ క్రికెట్ ఎప్పుడు తిరిగి వస్తుందో ఊహించలేం. 2025-26 యాషెస్‌లో ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లండ్ పోటీపడినప్పుడు, గబ్బాలో ఇది వరుసగా 49వ టెస్ట్ మ్యాచ్ అవుతుంది. అయితే, ఈ మైదానంలో టెస్టుల్లో హాఫ్ సెంచరీ చేయడం సాధ్యం కాదు. దీని తర్వాత ఇక్కడ టెస్టు మ్యాచ్‌లు ఉండకపోవచ్చు. ఇంగ్లండ్‌తో ఇక్కడ వన్డే, టీ20 మ్యాచ్‌లు ఆడవచ్చని చర్చ జరుగుతోంది. గబ్బా గ్రౌండ్ జీవితకాలం 2030 వరకు మాత్రమే. దీని తర్వాత 2032 ఒలింపిక్స్ కూడా బ్రిస్బేన్‌లో జరగనున్నాయి. ముందుగా దీన్ని



పూర్తిగా మొదటి నుంచి పునర్నిర్మించాలని ప్లాన్ చేశారు. అయితే, అధిక వ్యయం కారణంగా, ఈ ప్రణాళిక నిలిపివేసింది. ఇప్పుడు దాని పునరుద్ధరణ చేస్తున్నట్లు భావిస్తున్నారు. గబ్బా స్టేడియంను పునర్నిర్మించాలని అలన్ బోర్డర్ డిమాండ్ చేసింది. గతంలో ఆస్ట్రేలియా జట్టు మాజీ కెప్టెన్ అలన్ బోర్డర్ కూడా ఒలింపిక్స్‌కు ముందు గబ్బా స్టేడియంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గబ్బా క్రికెట్ స్టేడియంకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఖచ్చితమైన ప్రణాళికలు లేవు, కాబట్టి పనులు జరగడం లేదు. అయినప్పటికీ, ఇది చాలా విచారకరం. ఎందుకంటే 2032 మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో గబ్బాని ఎలా ఉపయోగించవచ్చనే దాని గురించి భవిష్యత్తులో ఖచ్చితమైన ప్రణాళికను కలిగి ఉండాలంటూ చెప్పుకొచ్చాడు.

# ఒక్క విజయంతో లెక్కలు తారుమారు



టీ20 ప్రపంచ కప్ ఉత్కంఠ ముగిసింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ డబుల్ డోస్ చూపించడానికి సిద్ధంగా ఉంది. ఒకవైపు టీమ్ ఇండియా మరో ఐసీసీ ట్రోఫీ కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. మరోవైపు వెస్టిండీస్‌ను చిత్తు చేసి పాయింట్ల పట్టికలో సౌతాఫ్రికా ప్రకంపనలు సృష్టించింది. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా డ్రాగా ఆడగా, రెండో టెస్టులో అద్భుత విజయం సాధించి 1-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌ను కైవసం చేసుకోవడం ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో దక్షిణాఫ్రికా భారీ ముందడుగు వేసింది. ప్రొటీస్ జట్టు మొత్తం 16 పాయింట్లు సాధించి 28 పాయింట్లతో 5వ స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు మొత్తం 6 మ్యాచ్‌లు ఆడగా, దక్షిణాఫ్రికా రెండు గెలిచింది. మూడు మ్యాచ్‌లు ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో డ్రాగా ఆడింది. విజయం తర్వాత, ఈ జట్టు ఫైనల్స్‌కు క్లెయిమ్ చేసింది. అయితే, మిగిలిన 6 టెస్టుల్లోనూ దక్షిణాఫ్రికా గెలవాల్సింది. ఒక్క మ్యాచ్ డ్రా అయినా.. ఆఫ్రికా రూట్ మొత్తం మారిపోతుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో భారత్, ఆస్ట్రేలియా రెండూ ఉన్నాయి. 68.51 శాతం పాయింట్లతో టీమ్ ఇండియా మొదటి స్థానంలో ఉంది. కాగా, ఆస్ట్రేలియా 62.50 శాతం పాయింట్లతో ఉంది. ఈ రెండు జట్లలో ఎవరు ముందుంటారనేది బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తేలనుంది. భారత్ ఇంకా 10 టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లతో భారత జట్టు తలపడుతుంది. ఈ మ్యాచ్‌ల్లో 7 మ్యాచ్‌లు గెలిస్తే టీమిండియా ఫైనల్స్‌కు చేరుకోవడం దాదాపు ఖాయం. దక్షిణాఫ్రికా ఈసారి రెండు జట్లకు పోటీ ఇవ్వగలదు. పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి జట్లతో దక్షిణాఫ్రికా 6 టెస్టులు ఆడాల్సి ఉంది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు రికార్డు అద్భుతంగా ఉంది. పాకిస్థాన్, శ్రీలంకలపై ఆఫ్రికా గెలవడం సులువు. అదే సమయంలో, బంగ్లాదేశ్ గణాంకాలు కూడా దక్షిణాఫ్రికాకు అంతగా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో దక్షిణాఫ్రికా మొత్తం 6 టెస్టుల్లోనూ గెలిస్తే.. భారత్ లేదా ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్‌కు వెళ్లవచ్చు.

# అందుకే నన్ను దులీప్ ట్రోఫీకి ఎంపిక చేయలేదు

సెప్టెంబర్ 5 నుంచి దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ 2024 ఆరంభం కానుంది. ఈ టోర్నీలో బరిలోకి దిగే నాలుగు జట్లకు శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్‌లు కెప్టెన్లుగా ఎంపికయ్యారు. దాదాపుగా అందరు భారత క్రికెటర్స్ దులీప్ ట్రోఫీలో ఆడుతున్నారు. సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయిన వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కూడా ఆడనున్నాడు. సీనియర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, ఆర్ అశ్విన్‌లు మొదటి రౌండ్‌లో ఆడనున్నట్లు తెలుస్తోంది. దులీప్ ట్రోఫీ 2024కి యువ బ్యాటర్ రింకు సింగ్‌ను బీసీసీఐ సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. రింకును ఎందుకు తీసుకోలేదని సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. తాజాగా ఈ విషయంపై



రింకు స్పందించాడు. గత సీజన్‌లో గొప్ప ప్రదర్శన చేయకపోవడంతో.. తనకు ఈ సీజన్‌లో ఆడే అవకాశం రాలేదన్నాడు. స్పోర్ట్స్ టుడేకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రింకు మాట్లాడుతూ... 'నేను గత దేశవాళీ సీజన్‌లో బాగా ఆడలేదు. రంజీ ట్రోఫీలో కూడా ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. కేవలం 2-3 మ్యాచ్‌లు మాత్రమే ఆడా. నేను పెద్దగా రాణించకపోవడంతో ఇప్పుడు ఎంపిక చేయలేదు. అయితే తప్పకుండా దులీప్ ట్రోఫీ రెండో రౌండ్‌కు ఎంపిక చేస్తారనే నమ్మకంతో ఉన్నా' అని చెప్పాడు.

2023లో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున రింకు సింగ్ అద్భుత ప్రదర్శన చేశాడు. 14 మ్యాచ్‌ల్లో 474 పరుగులు చేశాడు. ఆ ప్రదర్శనతో 2023 ఆగస్టులో ఐర్లాండ్‌పై అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కొద్దికాలంలోనే టీమిండియా టీ20 మిడిల్ ఆర్డర్‌లో సెటిల్ అయ్యాడు. టీ20 ప్రపంచకప్ 2024లో స్థానం ఖాయం అనుకున్నా.. రిజర్వ్ స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది.

# మళ్లీ రింగ్‌లోకి వినేశ్ ఫోగట్..



మహిళా రెజ్లర్ వినేశ్ ఫోగట్ మళ్లీ రెజ్లింగ్ రింగ్‌లో కనిపించనున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు చేరిన వినేశ్.. అధిక బరువు కారణంగా తృటిలో పతకం కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా రిటైర్‌మెంట్ నిర్ణయంపై వినేశ్ వెనక్కి తగ్గింది. భారత్‌కు ఒలింపిక్ పతకం అందిస్తానంటూ శపథం చేసింది. 2032 ఒలింపిక్స్ వరకు రెజ్లింగ్‌లో కొనసాగుతానని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో లేఖను విడుదల చేసింది.

# అస్వస్థతకు గురైన వినేశ్ ఫొగాట్!




పారిస్ ఒలింపిక్స్ 2024లో పాల్గొని స్వదేశానికి చేరుకున్న రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అస్వస్థతకు గురయ్యారు. పారిస్ నుంచి ఢిల్లీకి వచ్చిన వినేశ్‌కు ఘనస్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి స్వగ్రామం హరియాణాలోని బలాలికి 13 గంటల పాటు ప్రయాణించి చేరుకున్నారు. బలాలి గ్రామస్థులు ఆమెకు భారీగా లడ్డూలను బహుమతిగా అందజేశారు. అంతేకాదు రూ.21 వేలను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు.

# ప్రతి ఒక్కరు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందే



గాయాల కారణంగా ఆటకు దూరమై.. మళ్లీ జాతీయ జట్టులోకి రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ కార్యదర్శి జై షా ఇదివరకే వెల్లడించిన సంగతి తెలిసిందే. మరోసారి ఇదే విషయంపై ఆయన స్పష్టత ఇచ్చారు. భారత క్రికెటర్లు తమ ఫిట్‌నెస్, ఫామ్‌ను నిరూపించుకోవాలంటే.. డొమెస్టిక్ అత్యుత్తమ వేదిక అని జై షా పేర్కొన్నారు. అయితే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి వారికి మాత్రమే కొన్ని మినహాయింపులు ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా రవీంద్ర జడేజా గాయంను గుర్తుచేశారు. 'రెండేళ్ల క్రితం రవీంద్ర జడేజాకు గాయం అయింది. కోలుకున్న తరువాత దేశవాళీలో ఆడమని నేనే కోరా. ఇప్పుడు దాన్ని తప్పనిసరి చేశాం. క్రికెటర్ల విషయంలో మేం స్ట్రిక్ట్‌గా ఉందామనుకున్నాం. ఎవరైనా గాయాలకు గురై విరామం తీసుకొని.. మళ్లీ జాతీయ జట్టులోకి రావాలని భావిస్తే ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. వారు దేశవాళీ క్రికెట్‌ను వేదికగా చేసుకోవాలి. విరాట్, రోహిత్, బుమ్రా వంటి టాప్ క్రికెటర్లకు కొన్ని మినహాయింపులు ఉన్నాయి. దేశవాళీలో ఆడుతూ గాయపడితే జట్టుకు చాలా నష్టం. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలలో టాప్ క్రికెటర్లు ఆడటం మనం చూడలేదు. మన ప్లేయర్లకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే గాయపడిన వారి పరిస్థితి వేరు' అని జై షా చెప్పారు. సెప్టెంబర్ 5 నుంచి దులీప్ ట్రోఫీ 2024 ప్రారంభం కానుంది. శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారు. దాదాపు అందరు భారత క్రికెటర్స్ ఈ టోర్నీలో ఆడుతున్నారు. సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయిన ఇషాన్ కిషన్ కూడా ఆడనున్నాడు. కోహ్లీ, రోహిత్ , బుమ్రా, అశ్విన్‌లు టోర్నమెంట్ మొదటి రౌండ్‌లో ఆడనున్నట్లు తెలుస్తోంది.



# వెస్టిండీస్‌తో భారత్ తొలి మ్యాచ్!

మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ 2025 షెడ్యూల్‌ను ఐసీసీ ఆదివారం ప్రకటించింది. ఈ టోర్నమెంట్ 2025 జనవరి 18న మలేసియాలో ఆరంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 2న జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తన తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో తలపడనుంది. 2023లో జరిగిన మొదటి అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌ను ఓడించి భారత్ కప్ గెలుచుకుంది. మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ 2025లో 16 జట్లు పాల్గొనున్నాయి. నాలుగు జట్లు చొప్పున నాలుగు గ్రూపులుగా విభజించి.. షెడ్యూల్ రిలీజ్ చేశారు. నాలుగు వేదికలలో 16 రోజుల పాటు 41 మ్యాచ్‌లు జరగనున్నాయి. జనవరి 13 నుంచి 16 వరకు వార్మప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. గ్రూప్-ఏలో విండీస్, మలేసియా, శ్రీలంకతో కలిసి భారత్ ఆడనుంది. ఆతిథ్య జట్టు హోదాలో మలేషియా అండర్-19 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేస్తోంది. ప్రతి గ్రూప్ నుంచి 3 జట్లు సూపర్-6కు అర్హత సాధిస్తాయి. సూపర్-6లో ఆరేసి జట్లు గ్రూప్-1, గ్రూప్-2గా విడిపోయి ఆడతాయి. జనవరి 25 నుంచి 29 సూపర్-6 మ్యాచ్‌లు జరుగుతాయి. సూపర్ సిక్స్‌లో ప్రతి గ్రూప్ నుంచి టాప్‌లో నిలిచిన రెండు జట్లు సెమీస్ చేరతాయి. జనవరి 31న సెమీస్ మ్యాచ్‌లు జరగనుండగా.. ఫిబ్రవరి 2న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. సెమీస్ మ్యాచ్‌లకు, ఫైనల్‌కు రిజర్వ్ డే కూడా షెడ్యూల్ చేశారు. ఫిబ్రవరి 1 సెమీస్ మ్యాచ్‌లకు, ఫిబ్రవరి 3న ఫైనల్‌కు రిజర్వ్ డేగా ఉంది.



# "ధరణి" సమస్యలకు త్వరలో చరమగీతం

**దేశానికి ఆదర్శంగా ఉండేలా కొత్త రెవెన్యూ చట్టం**
**"రెవెన్యూ"ను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**
**కొత్త రెవెన్యూ చట్టం ముసాయిదా చర్చాగోష్టిలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక పెద్దమనిషి ఒక ఉన్నతాధికారి కలిసి కుట్రపూరితంగా రాత్రికి రాత్రి తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలకు, బాధలకు త్వరలోనే చరమగీతం పాడబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు ఏ భూమి చిక్కులు కూడా లేకుండా చేసే ఆదర్శవంతమైన నూతన రెవెన్యూ చట్టం – 2024ను తీసుకువస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతు సుభిక్షంగా ఉండాలన్నదే మా ప్రభుత్వం లక్ష్యమన్నారు. నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై సోమవారం నాడు టూరిజం ప్లాజాలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఏర్పాటు చేసిన చర్చావేదిక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మంత్రి గారు ప్రసంగించారు. "చట్టాలు సరిగ్గా చేయకపోతే, వాటి ఫలితాలు ఎలా ఉంటాయో గత ప్రభుత్వం తీసుకువచ్చిన 2020 రెవెన్యూ చట్టమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. గతంలో మాదిరిగా జరగకుండా ఉండడానికి ఒక రోజు ఆలస్యం అయినా కూడా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్తు తరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చట్టాన్ని రూపొందిస్తున్నాం. సామాన్యుని నుంచి మేధావి వరకు అన్నీ వర్గాల అభిప్రాయాలను తీస్కోవడానికి ముసాయిదా చట్టాన్ని పబ్లిక్ డొమైన్ లో పెట్టడంతో పాటు ఇటువంటి చర్చావేదికలను కూడా ఏర్పాటు చేస్తున్నాం. మార్పు కావాలని తెలంగాణ ప్రజానీకం కోరుకున్నారో ఆ మార్పుకు ధరణి నాంది పలికింది. మనం భౌతికంగా ఉన్నా లేకున్నా అధికారంలో ఉన్నా లేకున్నా మనం తీసుకొచ్చిన చట్టాలు పదిమందికి ఉపయోగపడేలా శాశ్వతంగా ఉండేలా రూపొందించాలి. ఆ దిశగా మా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

ఎలాంటి ప్రత్యామ్నాయం ఆలోచన చేయకుండా దొరగారికి నచ్చలేదనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను ఉన్నపళంగా రద్దు చేసి మొత్తంగా గ్రామ స్థాయిలో రెవెన్యూ భూ పరిపాలన చూసే యంత్రాంగం లేకుండా చేసింది. రైతులకు, ప్రజలకు రెవెన్యూ అందుబాటులో లేకుండా పోయాయి. అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలుపుతామని ఆనాడు పీసీసీ అధ్యక్షుని హోదాలో మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. మేము ఇచ్చిన హామీని విశ్వసించి తెలంగాణ ప్రజానీకం మాకు అధికారం అప్పగించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం. సమాజ ప్రగతిని నిర్దేశించే ప్రధాన అంశాలలో అన్నీ వర్గాల ఆలోచనలను అభిప్రాయాలను పెద్దల సలహాలను సూచనలను పరిగణనలోకి తీసుకోకపోతే ఎటువంటి సంస్కరణ అయినా శూన్యగతికే చేరుకుంటుందన్నదానికి నిలువెత్తు నిదర్శనం ధరణి.రెవెన్యూ వ్యవస్థను కంటికి రెప్పలా కాపాడే విషయంలో మాకు స్పష్టత ఉంది. రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తీసుకువస్తామని అలాగే రెవెన్యూ కోర్టులను కూడా ఏర్పాటు చేస్తాం. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం. అలాగే రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కార విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తాము. త్వరలోనే రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తాం. ఈ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్న ముఖ్యమంత్రి గారు, రెవెన్యూ మంత్రి ఇద్దరే పని చేస్తే సాధ్యం కాదు, రెవెన్యూ ఉద్యోగులందరూ సమిష్టిగా నిబద్ధతతో జవాబుదారీతనంతో పనిచేస్తేనే సాధ్యమవుతుంది" అని అన్నారు.

# తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు..

## హైదరాబాద్‌లో భారీ వర్షాలతో ట్రాఫిక్ జామ్



హైదరాబాద్ : తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక మీదుగా ఉన్న ఆవర్తనం రాయలసీమ, పరిసర ప్రాంతాల మీదుగా సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని చెప్పింది. ద్రోణి సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు రాయలసీమ, పరిసర ప్రాంతాల మీదుగా ఉపరితల ఆవర్తనం తమిళనాడు నుంచి కొమెరిన్ ప్రాంతం వరకు విస్తరించి ఉందని చెప్పింది. మంగళవారం వరకు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వస్తాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరిలో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. అలాగే, బుధ, గురువారాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో కొత్తగూడెం, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, జనగాం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామలో 9 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం గంటన్నర సేపు కుండపోత వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వానకు పలు ప్రాంతాలు జలమయం కాగా రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయింది. ఫలితంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద నీటిని అంచనా వేయలేక ఆర్టీసీ డ్రైవర్ బస్సును ముందుకు పోనివ్వడంతో బస్సు వరద నీటిలో చిక్కుకుంది. అందులోని కొంతమంది ప్రయాణికులు ఈత కొట్టుకుంటూ బయటకు రాగా మరి కొంతమందిని స్థానికుల సహకారంతో క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చారు. కుండపోతగా కురిసిన వర్షానికి పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. వర్షం రోడ్లపై నిలవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట, బహదూర్పల్లి, సూరారం, సుచిత్ర, గుండ్ల పోచంపల్లి, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, బోయినపల్లి, ప్రగతినగర్, బేగంపేట, తిరుమలగిరి, అల్వాల్, మారేడుపల్లి, కూకట్‌పల్లి, హైదర్ నగర్, బాచుపల్లి, మూసాపేట్, కోఠి, మలక్పేట్, గచ్చిబౌలి, టోలిచౌకీ తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తోంది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. షేక్ పేటఫ్లైఓవర్‌పై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. షేక్ పేట– ఫిలింనగర్– గచ్చిబౌలి మార్గంలో, మెహదీపట్నం– టోలిచౌకి మార్గంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. షేక్ పేట సెంట్రల్ మీడియాన్ వద్ద రోడ్లు జలమయమై వాహనాలు నీటిలో కొట్టుకపోగా, ట్రాఫిక్ పోలీసులు క్రేన్ సహాయంతో వాటిని పక్కకు తప్పించారు.

## ఇందిరా పార్క్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు

**– ఆడవారిని ఆనందంగా జీవించనివ్వండి**
**– యోగా గురు బి.సరోజని రామారావు, డా.గీత, డా.హిప్నో పద్మా కమలాకర్**



ఆడవారిని ఆనందంగా జీవించేలా చేయడమే రాఖీ ఉద్దేశమని యోగా గురు బి.సరోజని రామారావు, డా.గీత, డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు.ఇందిరా పార్క్ లో ఘనంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. లిప్రేమ ఆప్యాయతను కనబరచడానికి నీకు ఏ కష్టమొచ్చినా నేనున్నాను అని మగవారి నుండి అభయం తీసుకుంటుందన్నారు. లిచెప్పాలంటే ఇది మనుషుల మధ్య జరిగే ఆత్మీయ సంఘటన అని తెలిపారు. ఆడవారు ఆనందంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. మనం భూమి మీద నుండి ఏమి తీసుకువెళ్ళలేము కేవలం ప్రేమను ఇవ్వడం తప్ప అని లియోగా గురు బి రామారావు మహిళలకు చీరలు ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అందరికీ సంతోషాన్నిపంచితే మనం సంతోషంగా ఉంటామన్నారు. శ్రీలతా రాజేంద్ర మహిళలకు పర్సులు అందజేసారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ గాంధీ ఆడవారికి అర్ధరాత్రి స్వతంత్రం కావాలన్నారు.కానీ నేటి సమాజంలో పగలు కూడా తిరగలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రాజేంద్ర కుమార్, పవన్, వెంకటేష్, రాజా నరసింహ, శేఖర్ రెడ్డి, ప్రహ్లాదుడు,డా.గీత, పుర్ణ కుమారి, వాణిశ్రీ, జ్యోతి రాజా, పి.స్వరూపారాణి, యోగా సాధకులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల స్థల సేకరణ, డిజైన్స్ త్వరగా పూర్తి చేయాలి

- రూ.5 వేల కోట్లతో 30 ప్రదేశాల్లో 120 గురుకుల పాఠశాలల నిర్మాణం
- హాస్టల్లో చదివే ప్రతి విద్యార్థి మంచం పైనే పడుకోవాలి
- విద్యార్థుల వసతులు కల్పనపై ఈ నెల 29 లోగా చెక్ లిస్టు తయారు చేసి ఇవ్వండి
- ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారుల దే
- పెద్దాపూర్ పాఠశాల విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పించండి
- గురుకుల పాఠశాలల ఉన్నత అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
- సమీక్ష సమావేశానికి హాజరైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్ భవనాల నిర్మాణాల కోసం ఆయా నియోజకవర్గాల్లో కావలసిన స్థలాన్నిహొ సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని స్థలాన్ని సేకరించి డిజైన్స్ వేయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ వార్షిక సంవత్సరం రూ. 5 వేలహొ కోట్లతో 30 కాంప్లెక్స్ లో 120 గురుకుల పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టడానికి కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలని సూచించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలల ఉన్నత అధికారులతోహొ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులను తెలంగాణ మరియు దేశ సంపదగా భావిస్తున్నదనిహొ చెప్పారు. మానవ వనరులను అద్భుతంగా అభివృద్ధి చేసుకోవడానికి ఈ బడ్జెట్ లో విద్య కుహొ పెద్దపీట వేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని అందుకు తగ్గట్టుగా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు.హొ గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి 25 ఎకరాలు పట్టణ ప్రాంతాల్లో 10 నుంచి 15 ఎకరాలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలన్నారు. 8 నెలల్లో ఈ భవనాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలోహొ ఈ విద్యా సంవత్సరం 100% అడ్మిషన్లు పూర్తి చేయాలన్నారు.

### ప్రతి విద్యార్థి మంచం పైనే పడుకోవాలి

ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచం పైనే పడుకోవాలని తాము నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 1029 ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఇప్పటి వరకుహొ మంచాలు, బెడ్స్, బెడ్ షీట్స్ ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత మందికి ఇవి కావాలి అనే జాబితాను త్వరగా తయారు చేసి తనకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదనలు పంపిన తర్వాత పరిశీలించి వాటిని కొనుగోలు చేయడానికి కావలసిన నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. అదేవిధంగా ప్రతి గురుకుల పాఠశాల తో పాటు ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా టాయిలెట్స్ బాత్రూమ్స్ రన్నింగ్ వాటర్ ఎలక్ట్రిసిటీ, వసతి గదులకు డోర్స్, విండోస్ ఉండాలని విండోస్ నుంచి లోపలికి దోమలు రాకుండా ఉండడానికి కచ్చితంగా మెష్ జాలీ ఏర్పాటు చేయాలన్నారు. వీటన్నిటిని క్రోడీకరిస్తూహొ విద్యార్థుల సౌకర్యాల కల్పనపై చెక్ లిస్టు తయారు చేయాలని సూచించారు. చెక్ లిస్టునుహొ ప్రతి హాస్టల్లో ప్రదర్శించాలన్నారు.హొ గురుకులాల భవనాల అద్దె డబ్బులను త్వరలోనే చెల్లిస్తామని అయితే భవనాల యజమానులు విద్యార్థుల సౌకర్యాల కల్పనకు నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల విద్యార్థుల సౌకర్యాల కల్పనకు కావలసిన వాటి గురించి చెక్ లిస్టు తయారు చేసి ఈనెల 29 లోగా తనకుహొ సమర్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

### ఓవర్సీస్ స్కాలర్షిప్ విడుదలపై సానుకూలం

విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖలో పెండింగ్ ఉన్న ఓవర్సీస్ స్కాలర్షిప్ బకాయిలహొ జాబితాను తనకు అందజేయాలని అధికారులకు చెప్పారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి సంవత్సరం నిర్మిత గడువులోగా ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారుల దేనిని గుర్తు చేశారు.హొ ఈ వార్షికోత్సవంలో బీసీలకు 800,హొ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 500 మంది విద్యార్థులకు చొప్పున ఓవర్సీస్ స్కాలర్షిప్ లు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు.

### పెద్దాపూర్ పాఠశాలపై సమీక్ష

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన తర్వాత అక్కడ తీసుకున్న చర్యల గురించి గురుకులాల సెక్రటరీ రమణకుమార్ ను ఆరా తీశారు. విద్యార్థులకుహొ మంచాలు, బెడ్స్ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు.

ఆ పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా కింద పడుకోవడానికి వీలులేదని, ప్రస్తుతం ఉన్న భవనాలు సరిపోకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల మైదానం ల్యాండ్ లెవెల్ చేయాలని, విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోనే టాయిలెట్స్, బాత్రూంల నిర్మాణం జరుగాలన్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ కావలసిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నూతన భవనాల నిర్మాణం కోసం కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్, అలుగు వర్షిని, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటీకరణ!.. యూపీఎస్సీ నోటిఫికేషన్‌పై వెల్లువెత్తుతున్న విమర్శలు

న్యూఢిల్లీ : ఇప్పటిదాకా ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ వార్తలు విన్నాం.. ఇప్పుడు ప్రభుత్వాన్నే ప్రయివేటీకరించే దిశగా అడుగులు పడుతున్నాయా? కేంద్ర ప్రభుత్వంలోని 24 శాఖల్లో 45 మంది సీనియర్ అధికారుల నియామకానికి యూపీఎస్సీ జారీ చేసిన నోటిఫికేషన్‌ను గమనిస్తే అవుననే అనుమానాలే వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణతో బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు గణనీయంగా తగ్గిపోతున్నాయి. తాజాగా రిజర్వేషన్లతో సంబంధం లేకుండా వివిధ విభాగాల్లో సీనియర్ అధికారులుగా నేరుగా ప్రైవేటు రంగం నుంచి రిక్రూట్ చేసుకునేందుకు చర్యలు తీసుకోవడం రాజకీయంగా దుమారం రేపుతున్నది. అందులోనూ ఈ ఉద్యోగాలకు కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న వారు దరఖాస్తు చేసుకోరాదని స్పష్టంగా షరతు కూడా విధించారు. పోటీ పరీక్ష ద్వారా నియామకాలు జరిపితే 45 పోస్టులకు గాను సగం పోస్టులు రిజర్వేషన్ల ప్రకారమే కేటాయించాల్సి ఉంటుంది. లేటరల్ ఎంట్రీ కావడంతో రిజర్వేషన్ల ప్రస్తావనే రాదు. రిజర్వేషన్లను క్రమంగా ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్నది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో 2024 ఈ అంశంపై విస్తృత స్థాయిలో చర్చ నడిచింది. రిజర్వేషన్ల ఎత్తివేతకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చివేస్తారనే ఆందోళనలూ




వ్యక్తమయ్యాయి. ఫలితంగానే బీజేపీకి గణనీయంగా సీట్లు తగ్గి.. పదేళ్ల తర్వాత భాగస్వామ్య పక్షాల ఆసరాతో సంకీర్ణ ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేయాల్సి వచ్చింది.

## కొనసాగుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ..

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతున్నది. సోమవారం కమిషన్ ఎదుట విజిలెన్స్ డీజీ సీవీ ఆనంద్ హాజరయ్యారు. విజిలెన్స్ మధ్యంతర నివేదిక సమర్పించనున్న క్రమంలోజస్టిస్ పీసీ ఘోష్‌కు కాళేశ్వరం అనకట్టలకు సంబంధించి విజిలెన్స్ విచారణ అంశాలను ఆనంద్ వివరించారు. ఈ సందర్భంగా విచారణకు సంబంధించి పలు వివరాలు అడిగి తెలుసుకున్న పీసీ ఘోష్ అదనపు సమాచారంతో నివేదిక త్వరగా ఇవ్వాలని ఆనంద్‌ను ఆదేశించారు. ఇప్పటికే పలువురు అధికారులను విచారించిన కమిషన్ త్వరలోనే గత ప్రభుత్వంలోని పెద్దలను విచారించేందుకు సిద్ధం అవుతుంది. ఈ క్రమంలో విజిలెన్స్ నివేదిక త్వరగా ఇవ్వాలని కోరడం ఆసక్తిగా మారింది. ఇదిలా ఉంటే బుధవారం నుంచి జస్టిస్ పీసీ ఘోష్ బహిరంగ విచారణ చేపట్టనున్నది. బుధవారం మాజీ ఈఎన్సీ మురళీధర్ ను ప్రశ్నించనున్నది. ఇదివరకే అఫిడవిట్లు దాఖలు చేసిన వారిని విచారించేందుకు సిద్ధం అవుతుంది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net